
Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018


# ఉత్తేజిత
దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 146 పేజీలు 8 వెల : 5 బుధవారం 03 డిసెంబర్ 2025



## రైతన్నా మీకోసం

కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతం చేసిన రైతులందరికీ ధన్యవాదాలు

నేడు తూర్పుగోదావరి జిల్లా, గోపాలపురం నియోజకవర్గం, నల్లజర్ల రైతు సేవా కేంద్రంలో

రైతన్నా... మీకోసం వర్క్ షాప్‌లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

## గౌ॥ నారా చంద్రబాబు నాయుడు గారు పాల్గొంటున్నారు

సమయం: ఉదయం గం. 11:30 లకు

### రైతన్న సేవలో... మన మంచి ప్రభుత్వం

- 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' పథకం కింద 46,85,838 రైతుల ఖాతాల్లో రూ.6,310 కోట్లు జమ
- 90% సబ్సిడీపై 'బిందు సేద్యం' ద్వారా రైతులకు రూ.1,654 కోట్ల లబ్ధి
- సబ్సిడీపై మేలైన విత్తనాలు, ఎరువుల పంపిణీ
- కాలువల పూడికతీత, సకాలంలో నీటి విడుదల, వాననీటి సంరక్షణ, నదుల అనుసంధానం ద్వారా ప్రతి ఎకరాకు నీరందేలా 'మెరుగైన సాగునీటి విధానం'
- MSP, MIS ద్వారా రైతుల దగ్గర నుండి పంటను కొనుగోలు చేసి ఆదుకోవడం

రైతులకు వ్యవసాయం లాభసాటి కావాలి... అదే 'పంచసూత్రాల' లక్ష్యం

నీటి భద్రత | డిమాండ్ ఆధారిత పంటలు | అగ్రిటెక్ | ఫుడ్ ప్రాసెసింగ్ | ప్రభుత్వాల మద్దతు

రైతు సేవా కేంద్రం - సమగ్ర ప్రణాళిక



ఇది రైతు ప్రభుత్వం... రైతు అభివృద్ధి-సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

# ఖమ్మం జిల్లా అభివృద్ధి బాధ్యత నాది

**కొత్తగూడెం:** ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపే బాధ్యత తనదేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కొత్తగూడెంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ వర్సిటీని ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. 60 ఏళ్ల స్వరాష్ట్ర కలను తీర్చింది ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్.. అందుకే దేశంలో ఉన్న ఏకైక ఎర్త్ సైన్స్ వర్సిటీకి ఆయన పేరు పెట్టామని తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి పునాది రాయి పడింది కూడా పాల్వంచోలనే అని అన్నారు. రాష్ట్ర ప్రజల చిరాకాల వాంఛ నెరవేర్చిన మన్మోహన్‌సింగ్ పేరుతో ఎర్త్ సైన్స్ వర్సిటీ ఏర్పాటు చేసుకోవడం గర్వకారణం అన్నారు. ఎడ్యుకేషన్, ఇరిగేషన్ రంగాలే ప్రపంచపటంలో తెలంగాణను నిలబెడుతున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేస్తాం. భద్రాచలం రాముల వారి సాక్షిగా చెబుతున్నా.. అన్ని జిల్లాలతో పాటు ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత నాది. పాలనకు ఆయువుపట్టయిన శాఖలన్నీ ఖమ్మం జిల్లా మంత్రుల చేతుల్లోనే ఉన్నాయి. రెండేళ్ల క్రితం మీరంతా ఓట్లేసి గెలిపిస్తేనే.. ప్రజలకు మంచి పాలన అందిస్తున్నాం అన్నారు. మంచి ప్రభుత్వం ఉంటేనే ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం, ఉచిత కరెంట్, రేషన్ కార్డులు వస్తాయి. గ్రామాల్లో సర్పంచ్‌లు కూడా మంచోళ్లు



ఉండాలి. మంత్రులతో కలిసి పనిచేసే మంచి సర్పంచి మీ ఊళ్లో లేకపోతే.. గ్రామాలు దెబ్బతింటాయని అన్నారు. రాజకీయ కక్షలు మాని పదేళ్లు అండగా నిలబడండి. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెడదాం. సర్పంచ్ ఎన్నికల్లో మంత్రులు, తుమ్మల, భట్టి, పొంగులేటితో కలిసి గ్రామాలను అభివృద్ధి పథం వైపు నడిపించే వారిని ఎన్నుకోండని సీఎం విజ్ఞప్తి చేశారు.

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కు కంచుకోట అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా మొత్తం కాంగ్రెస్ కు అండగా నిలబడిందన్నారు. 1969లో తెలంగాణ ఉద్యమానికి పునాదులు పడ్డవే పాల్వంచలోనేనని చెప్పారు. 60 ఏండ్లు ఉద్యమం నడవడానికి కారణం ఈ పాల్వంచనే అని చెప్పారు.

కొత్తగూడెం థర్మల్ పవర్ ప్లాంట్ కోసం వేలాది ఎకరాలు భూమి ఇచ్చారని చెప్పారు. దేశంలో వ్యవసాయం అభివృద్ధికి కారణం కాంగ్రెస్ అన్నారు రేవంత్. నాగార్జున సాగర్,శ్రీశైలం, ఎస్సారెస్పీ ప్రాజెక్టులు నెహ్రూ కట్టినవేనని తెలిపారు. ఈ పదేళ్లలో ఖమ్మం జిల్లాలోని ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. కృష్ణా,గోదావరి జలాలతో ఖమ్మం జిల్లా తడవాలన్నారు. ఎడ్యుకేషన్ కు సంబంధించి ప్రతీ అవకాశాన్ని జిల్లాకు ఇస్తున్నామన్నారు. పదేండ్లు పాలించినోళ్లు అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత తనదన్నారు. సర్కార్ ఏ సంక్షేమ పథకం మొదలు పెట్టినా..ఖమ్మం జిల్లా నుంచే ప్రారంభించామని.. సన్నబియ్యం,రేషన్ పంపిణీ ఈ జిల్లా నుంచే ప్రారంభించామన్నారు. మీ ఓటే ఆయుధంగా మారి ప్రజాపాలన అందిస్తుందన్నారు. మంచోడినే సర్పంచ్ గా ఎన్నుకోవాలని.. మందుకో..డబ్బుకో ఓటేస్తే ఊరు మునుగుతుందని సూచించారు.

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,ఎంపిలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేషనల్ హెరాల్డ్ కేసులకు భయపడేది లేదు

హైదరాబాద్:కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలపై కేసులు పెడితే భయపడేది లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా టీపీసీసీ సమావేశంలో పలు అంశాలపై మాట్లాడారు. పార్టీ నేతలు, కార్యకర్తలకు కీలక సందేశం పంపిస్తూ పలు రాజకీయ, పరిపాలనా అంశాలపై తన అభిప్రాయాలు వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం, ముఖ్యంగా ప్రధాని మోదీ వైఖరి పై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తూ.. కాంగ్రెస్ నాయకత్వానికి మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గాంధీని హత్య చేసిన పార్టీ బీజేపీ అని అన్నారు.. నేషనల్ హెరాల్డ్ కేసు పేరుతో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను వేధించడం మోదీ ప్రభుత్వ లక్ష్యపూర్వక చర్యే అని విమర్శించారు. ఓటు చోరీపై పార్లమెంట్‌లో చర్చ జరగకుండా విచ్చలవిడిగా కేసులు తెరపైకి తీసుకువచ్చారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ విలువలను కాపాడే బాధ్యత అందరిదినని, రాహుల్ గాంధీ, సోనియా గాంధీలకు మద్దతుగా నిలబడే తీర్మానం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నేషనల్ హెరాల్డ్ సిబ్బందికి వీరు ఆర్థిక సహాయం అందించారన్నారు. ప్రైవేట్ సంస్థల్లో పని చేసిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఉండవని.. ఈ నేపథ్యంలో ఎప్పుడో మూతపడిన నేషనల్ హెరాల్డ్ సిబ్బందిని మంచి ఆలోచనతో వీరు ఆర్థికంగా ఆదుకున్నారని గుర్తు చేశారు. పత్రికను తిరిగి నడిపించాలనే ఉద్దేశ్యంతో బోర్డు ఆఫ్ డైరెక్టర్లుగా కొంత మంది కాంగ్రెస్ పార్టీ నేతలను తీసుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఒక పత్రిక ఉండాలని నిర్ణయించి.. నేషనల్ హెరాల్డ్ పత్రిక పునరుద్ధరించే ప్రక్రియను వారు చేపట్టారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. దేశం కోసం గాంధీ కుటుంబం త్యాగం చేసిందని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. మంగళవారం హైదరాబాద్‌లో టీపీసీసీ కార్యవర్గ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశంలో కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను ఆయన సోదాహరణంగా వివరించారు. డిసెంబర్ 7వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్తామని చెప్పారు. ఈ యూనివర్సిటీ అభివృద్ధికి ఎంత ఖర్చు అయినా నిధులు కేటాయిస్తామన్నారు. ఓయూను ప్రపంచస్థాయిలో నిలబెడతామని ఆయన ప్రకటించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నామన్నారు. 9వ తేదీన తెలంగాణ - 2047 పాలసీ డాక్యుమెంట్ ఆవిష్కరణ చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి దిగ్గజ నేతల సలహాలు సైతం తీసుకున్నామని పేర్కొన్నారు. కోర్ అర్బన్‌ను క్యూర్ చేయాలని తాము నిర్ణయించామన్నారు. కాలుష్య కారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలిస్తున్నామని స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, పరిశ్రమల తరలింపు తదితర అంశాలు తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని వివరించారు. కొన్ని పరిశ్రమలు నడిచే పరిస్థితి లేక మూతపడ్డాయన్నారు. మరికొన్ని పరిశ్రమల ఊరు, నగరం నడిబొడ్డున ఉన్నాయని.. ఆయా పరిశ్రమల ను తరలిస్తే కొంత భూమి అందుబాటులోకి వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకెళ్తున్నామన్నారు. గత పదేళ్లలో తెలంగాణకు ఒక్క ఎయిర్‌పోర్టు కూడా తేలేదంటూ బీఆర్ఎస్ పార్టీపై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 4 ఎయిర్‌పోర్టులు తెచ్చామని గుర్తు చేశారు. సంక్షోభంలో ఉన్న తెలంగాణను సంక్షేమం దిశగా తీసుకెళ్తున్నామని వివరించారు. 2034 నాటికి తెలంగాణను వన్ ట్రిలియన్ ఎకానమీ రాష్ట్రంగా చేయడమే తమ ముందున్న లక్ష్యమన్నారు. అందరి కృషితో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘా టించారు. కోటి మంది మహిళలకు చీరలు అందించడమే తమ లక్ష్యమన్నారు. చీరలు అందలేదంటూ ఫిర్యాదులు వస్తే అందుకు డీసీసీలదే బాధ్యత అంటూ సీఎం హెచ్చరించారు. డిసెంబర్ నెలాఖరులోగా మహిళలందరికీ చీరలు అందించాలని డీసీసీలకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇక రాష్ట్ర పరిపాలన గురించి మాట్లాడుతూ.. సంక్షోభంలో ఉన్న తెలంగాణను సంక్షేమ దిశగా ముందుకు తీసుకెళ్తున్నాం. కొత్త సర్పంచులు ఎన్నికయ్యే సందర్భంలో జిల్లా అధ్యక్ష పదవులు రావడం మీకు గొప్ప అవకాశం. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత విద్యుత్, ఉచిత బస్సులు వంటి సంక్షేమ పథకాలపై చర్చ పెట్టాలని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ.. కేసీఆర్ ఇచ్చిన చీరలు పనికిరావని ప్రజలు నిందించారు. కానీ, మనం నిజాయితీతో కోటి మందికి చీరలు ఇస్తున్నాం. ఏ ఆడబిడ్డ కూడా చీర దక్కకుండా ఉండకూడదని తెలిపారు. డిసెంబర్ నెలాఖరులోగా చీరలు అందజేయకపోతే అది జిల్లా కాంగ్రెస్ కమిటీల బాధ్యత అవుతుందని హెచ్చరించారు.

# విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా

అమరావతి:ఆర్టీసీకి మరో వెయ్యి ఈవీ బస్సులు వచ్చేలా ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు ఏపీ ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం సచివాలయంలో విద్యుదుత్పత్తి, పంపిణీలో వ్యయం తగ్గింపు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ట్రాన్స్‌మిషన్ నష్టాలను గణనీయంగా తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ కొనుగోళ్ల భారం తగ్గించుకునేందుకు ఎంవోయూలు కుదుర్చుకోవాలి. ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ ఎంవోయూలు చేసుకోవాలి. రాష్ట్రంలో పీఎం కుసుమ్ సహా రూఫ్‌టాప్



ప్రాజెక్టులు వేగంగా అమలు చేయాలి. ఒప్పందాలు చేసుకున్న ప్రాజెక్టులు 60 రోజుల్లో కార్యాచరణ ప్రారంభించేలా చూడాలన్నారు. ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు మరో ఏడాది ప్రోత్సాహకాలు కొనసాగించాలి. థర్మల్ పవర్ స్టేషన్లలోని బూడిదను వివిధ అవసరాలకు వినియోగించాలి. ప్రభుత్వ భవనాలపై సౌర విద్యుత్ ప్రాజెక్టులను చేపట్టేలా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజల్లోనూ విద్యుత్ పొదుపుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆర్టీసీకి త్వరలోనే వెయ్యి ఈవీ బస్సులు వస్తాయి. రాష్ట్రంలో 5వేల ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సీఎం దిశానిర్దేశంచేశారు. సమీక్షలో విద్యుత్ వ్యవస్థపై గత ప్రభుత్వ విధానాలు ప్రస్తావనకు వచ్చాయి. అసమర్థ నిర్ణయాలతో విద్యుత్ రంగాన్ని గత పాలకులు అస్తవ్యస్థం చేశారని సీఎం చంద్రబాబు విమర్శించారు. పీపీఏ రద్దుతో రూ.9వేల కోట్ల భారాన్ని వైకాపా ప్రభుత్వం ప్రజలపై మోపిందన్నారు. విద్యుత్ వినియోగించ కుండానే ప్రజాధనాన్ని కంపెనీలకు చెల్లించిందని చెప్పారు. ప్రభుత్వ భవనాలపై విస్తృత స్థాయిలో సౌర విద్యుత్ ప్రాజెక్టులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలి. . ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజల్లోనూ విద్యుత్ పొదుపుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. గత అసమర్థ నిర్ణయాలతో విద్యుత్ రంగాన్ని అస్తవ్యస్థం చేశారు. పీపీఏ రద్దుతో రూ.9వేల కోట్ల భారాన్ని వైసీపీ ప్రభుత్వం ప్రజలపై మోపింది. విద్యుత్ వినియోగించకుండానే ప్రజా ధనాన్ని కంపెనీలకు చెల్లించిందని విమర్శించారు.

## హిల్ట్ పాలసీపై బిఆర్ఎస్ పోరుబాట

హైదరాబాద్: గ్రేటర్ పరిధిలోని రూ.5లక్షల కోట్ల విలువైన పారిశ్రామిక భూములను హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ హిల్ట్ పేరుతో ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకునేందుకు బీఆర్ఎస్ సిద్ధమైంది. ఇందులో భాగంగా పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్రవ్యాప్తంగా సీనియర్ నాయకులతో కూడిన నిజనిర్ధారణ బృందాలను నియమించారు. ఈ మేరకు పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, క్షేత్రస్థాయి పర్యటనలపై దిశానిర్దేశర చేశారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత ప్రభుత్వాలు పరిశ్రమల స్థాపన కోసం, ఉపాధి కల్పన కోసం అతి తక్కువ ధరకే కేటాయించిన భూములను, ఇప్పుడు 'మల్టీ యూజ్ జోన్' పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి మారుస్తున్నారని ఆరోపించారు. సుమారు 9,300 ఎకరాల భూములను మార్కెట్ విలువ కంటే అతి తక్కువకు, కేవలం ఎస్ఆర్ఓ రేటులో 30 శాతానికే రెగ్యులరైజ్ చేసి, సుమారు రూ. 5 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టే కుట్ర జరుగుతోందని పేర్కొన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టడానికి, కనీసం స్మశాన వాటికలకు కూడా స్థలాలు లేవని చెబుతున్న ప్రభుత్వం, వేల కోట్ల విలువైన భూములను మాత్రం ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నదని మండిపడ్డారు.ప్రభుత్వ తీరును ఎండగట్టేందుకు హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న పారిశ్రామిక వాడలను 8 క్లస్టర్లుగా విభజించి, పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో బృందాలు పర్యటించనున్నాయి. అక్కడ స్థానిక నాయకులను, ప్రజలను కలుపుకొని వాస్తవ మార్కెట్ విలువకు, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఉన్న భారీ వ్యత్యాసాన్ని ప్రజల ముందు ఉంచనున్నారు. వీటితో పాటు అక్కడి పారిశ్రామిక వాడల ద్వారా ప్రజా ఉపయోగ కార్యక్రమాలు ఏమేమి చేయవచ్చు, అక్కడి స్థానిక ప్రజల సుదీర్ఘకాలం డిమాండ్లను ఆకాంక్షలను కూడా పార్టీ నేతలు తెలుసుకోనున్నారు. ఒకప్పుడు అక్కడ పారిశ్రామిక వాడల ఏర్పాటు కోసం ప్రజలు భూములు ఇచ్చిన తీరును ప్రభుత్వం కేటాయించిన తీరును వాటిని అత్యంత చవకగా పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వాలు కట్టబెట్టిన అంశాన్ని, వాటి ఉద్దేశాలను పార్టీ నేతల బృందాలు ప్రస్తావించనున్నాయి.డిసెంబర్ 3, 4 తేదీల్లో హిల్ట్ పాలసీ స్కామ్‌పై నిజనిర్ధారణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన ఎనిమిది బృందాలు ఆయా ప్రాంతాల్లో పర్యటించనున్నాయి. ఇందులో భాగంగా..క్లస్టర్-1లో సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు నేతృత్వంలో మాజీమంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మెదక్ ఎమ్మెల్యేల బృందం పాశమైలారం, పటాన్ చెరువు, రామచంద్రాపురం ప్రాంతాలను సందర్శించనున్నారు.

క్లస్టర్-2లో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి నేతృత్వంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ సురభి వాణీ దేవి, ఉప్పల్ నాయకులు కలిసి నాచారం, మల్లాపూర్, ఉప్పల్, చర్లపల్లి ప్రాంతాల్లో పర్యటిస్తారు.క్లస్టర్-3లో శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనా చారి నేతృత్వంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావుతో కూడిన బృందం మౌలాలి, కుషాయిగూడ పారిశ్రామిక వాడల్లో పర్యటిస్తారు. క్లస్టర్-4లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానందతో కలిసి జీడిమెట్ల, కూకట్‌పల్లి ప్రాంతాల్లో పర్యటించనున్నారు.క్లస్టర్-5లో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, ఎమ్మెల్సీ నవీన్ రావు సనత్ నగర్, బాలానగర్ ఏరియాలను పరిశీలిస్తారు.క్లస్టర్-6లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మేడ్చల్ ఇండస్ట్రియల్ పార్కుకు వెళ్తారు.క్లస్టర్-7లో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, స్వామి గౌడ్, మంచిరెడ్డి కిషన్ రెడ్డి, పటోళ్ల కార్తిక్ రెడ్డి.. కాటేదాన్, హయత్‌నగర్‌లో పర్యటిస్తారు.

# పార్లమెంటులో సర్ ఆందోళనలు



న్యూఢిల్లీ: ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ వ్యతిరేకంగా విపక్షాలు ఆందోళనకు దిగడంతో పార్లమెంట్ ఉభయసభలు దద్దరిల్లాయి. ఓట్ చోరీ, గద్దీ చోరీ అంటూ ప్రతిపక్ష పార్టీల ఎంపీలు నినాదాలు చేశారు. ఫలితంగా ఉభయసభల్లో గందరగోళం నెలకొన్నది. లోక్‌సభ ను కంట్రోల్ పెట్టేందుకు స్పీకర్ ఓంబిర్లా చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దాంతో స్పీకర్ ముందుగా సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. మధ్యాహ్నం 12 గంటలకు సభ తిరిగి ప్రారంభమైనా సేమ్ సీన్ రిపీట్ అయ్యింది. దాంతో మధ్యాహ్నం 2 గంటల వరకు సభ వాయిదా పడింది. మధ్యాహ్నం రెండు గంటలకు సభ పునఃప్రారంభ మైనా పరిస్థితిలో ఎలాంటి మార్పు లేదు. గందరగోళం కొనసాగింది. దాంతో స్పీకర్ సభను బుధవారానికి వాయిదా వేశారు. అంతకుముందు ప్రతిపక్ష సభ్యులు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ఈ ఆందోళనల్లో పాల్గొన్నారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో కేంద్ర ఎన్నికల సంఘం బీజేపీకి ఓట్లు దోచిపెట్టే పని చేస్తున్నదని విమర్శించారు.

# యెడ్యూరప్పపై ఫోక్సో విచారణపై స్టే

బెంగళూరు: కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యడియూరప్పపై పోక్సో విచారణపై సుప్రీంకోర్టు మంగళవారం స్టే విధించింది. విచారణ ప్రక్రియను నిలిపివేయడంతో పాటు, యడియూరప్పపై ఉన్న కేసును రాష్ట్ర హైకోర్టుకు తిరిగి ఎందుకు బదిలీ చేయకూడదో తెలియజేయాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం కర్ణాటక సిఐడికి నోటీసులు జారీ చేసింది.



కేవలం అస్పష్టమైన, సాంకేతిక కారణాలతో ఈ అంశం యోగ్యతను పరిశీలించలేమని పేర్కొంటూ .. నవంబర్ 13న తమ క్లయింట్‌పై కేసును కొట్టివేయడానికి హైకోర్టు నిరాకరించిందని యడియూరప్ప తరపున సీనియర్ న్యాయవాదులు సిద్దార్ధ్ లూత్రా, సిద్దార్థ్ దేవ్‌లు వాదనలు వినిపించారు. గతేడాది ఫిబ్రవరిలో బెంగళూరులోని తన నివాసంలో జరిగిన బిజెపి సమావేశంలో తనపై, తన 17ఏళ్ల కుమార్తెపై యడియూరప్ప లైంగిక దాడికి పాల్పడ్డారని బాధితురాలి తల్లి కేసు పోలీసులకు తెలిపారు. 2024 మార్చి 14న సదాశివనగర్ పోలీసులు కేసు నమోదు చేసి, సిఐడికి బదిలీ చేశారు. సిఐడి పోక్సో కింద ఎఫ్ఐఆర్‌ను తిరిగి నమోదు చేసి, చార్జిషీట్ దాఖలు చేసింది.

## అమిత్ షాతో లోకేశ్ తదితరుల భేటీ

న్యూఢిల్లీ: మొంథా తుఫాన్ ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర నష్టాన్నే మిగిల్చింది.. ఇప్పటికే ప్రాథమిక అంచనాలపై కేంద్రానికి నివేదిక చేరగా.. ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి నారా లోకేష్, హోంమంత్రి అనిత.. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాతో సమావేశమయ్యారు. మొంథా తుపాను కారణంగా ఆంధప్రదేశ్‌లో భారీ నష్టం జరిగిందని వివరించారు. ఈ నేపథ్యంలో తుపాను నష్టాలపై మంత్రి నారా లోకేష్ పూర్తి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో మంత్రి లోకేష్, రాష్ట్ర హోంమంత్రి అనిత ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తుపాను ప్రభావం, పునరావాస చర్యలు, నష్టపరిహారం అవసరాలపై సమగ్ర వివరాలు లోకేష్ అందించారు. తుపాను వల్ల మొత్తం రూ.6,352 కోట్ల నష్టం జరిగినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నివేదికలో పేర్కొంది.

మొంథా తుపాను మొత్తం 3,109 ప్రభావిత గ్రామాల్లో ప్రభావం చూపించింది.. తుపాను తీరం దాటి సమయం: అక్టోబర్ 28 రాత్రి, కాకినాడ సమీపంలో గాలి వేగం గంటకు 100 కి.మీ వేగంతో ఉంది. అయితే, పునరావాస చర్యల్లో 1.92 లక్షల మందిని 2,471 శిబిరాలకు తరలించాం. తుఫాను అనంతరం ప్రభావిత కుటుంబాలకు ప్రభుత్వం తరఫున వెంటనే రూ.3,000 చొప్పున తక్షణ ఆర్థిక సాయం పంపిణీ చేసింది. అదేవిధంగా, కూలిన చెట్ల తొలగింపు, విద్యుత్ పునరుద్ధరణ, తాగునీటి సరఫరా వంటి అత్యవసర చర్యలు చేపట్టినట్లు లోకేష్ వివరించారు. అత్యవసర అవసరాల నిమిత్తం రూ.60 కోట్లు ప్రభుత్వ ఖజానా నుంచి విడుదల చేసినట్లు తెలిపారు. ఇదిలావుంటే దిల్లీలో ఏపీ మంత్రి లోకేశ్ పర్యటన కొనసాగుతోంది. విమానాశ్రయాల రూపకల్పన, నిర్మాణం, నిర్వహణలో అంతర్జాతీయంగా పేరున్న జీఎంఆర్ సంస్థకు చెందిన సీనియర్ అధికారులతో మంత్రి లోకేశ్ మంగళవారం భేటీ అయ్యారు. ఏపీలోని విశాఖపట్నం వద్ద దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ అభివృద్ధిపై విస్తృతంగా చర్చించారు. ఎడ్యుసిటీని జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేయనున్నారు. విశాఖ ప్రాంతంలో ఏవియేషన్ ఎడ్యుసిటీ అభివృద్ధి ద్వారా విమానయాన, అంతరిక్ష, రక్షణ రంగాల.. విద్య, శిక్షణకు హబ్‌గా మారుతుంది.

# సిపిఎం కార్యకర్త పెంచలయ్య హత్యపై ఆగ్రహం

**ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నెల్లూరు బంద్**

**నెల్లూరు:** ప్రజానాట్యమండలి నెల్లూరు రూరల్ కార్యదర్శి, సిపిఎం కార్యకర్త పెంచలయ్య హత్యను నిరసిస్తూ నెల్లూరు నగరంలో సిపిఎం, అనుబంధ సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం బంద్ ప్రశాంతంగా సాగింది. స్థానిక గాంధీ బొమ్మ వద్ద గంజాయి డ్రగ్స్, మహమ్మారి దిష్టిబొమ్మను సిపిఎం నేతలు కార్యకర్తలు దహనం చేశారు. గంజాయిని తరిమికొట్టాలని ఈ సందర్భంగా వారి పిలుపునిచ్చారు. నెల్లూరు నగరంలో పలు స్కూల్స్ యాజమాన్యాలు స్వచ్ఛందంగా సెలవు ప్రకటించాయి. సిపిఎం పిలుపు మేరకు జరుగుతున్న ఈ బంద్‌కు వైసిపి, టిడిపి, సిపిఐ, సిపిఐ ఎంఎల్, సిపిఎంఎల్ న్యూడెమొక్రసీ, బిఎస్‌పి, ఇసికె, ఎంఆర్‌పిఎస్‌తో పాటు దళిత సంఘాలు,




ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయి. నెల్లూరులో స్థానిక గాంధీబొమ్మ నుంచి విఆర్‌సి, మద్రాసు బస్టాండ్ మీదుగా ఆర్‌టిసి వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. నెల్లూరు గాంధీ బొమ్మ సెంటర్ నుంచి ర్యాలీ నిర్వహించారు. బంద్ లో సిపిఎం ,సిపిఐ, సిపిఎంఎల్ ,న్యూ డెమోక్రసీ, తదితర పార్టీల నాయకులు పాల్గొన్నారు. వైసిపి, టిడిపి నాయకులు పాల్గొనకుండా మద్దతు ప్రకటించారు. సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసుని అరెస్ట్ చేసి, వెంటనే విడుదల చేశారు. స్కూల్లు, బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలు మూసివేశారు.

# జైలులో ఇమ్రాన్ ఖాన్ క్షేమం

**ప్రభుత్వ అనుమతితో జైలును సందర్శించిన సోదరి**

లాహోర్: పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్ మృతిచెందారంటూ వచ్చిన వదంతులకు ఎట్టకేలకు తెరపడింది. ఆయన జైల్లో సురక్షితంగానే ఉన్నారని సోదరి ఉజ్మా ఖానుమ్ తెలిపారు. అయితే, మానసికంగా వేధిస్తున్నట్లు ఆరోపించారు. ఇమ్రాన్‌ను కలిసేందుకు అనుమతించా లంటూ పెద్ద ఎత్తున ఆందోళనలు చెలరేగిన విషయం తెలిసిందే. దీంతో ఉజ్మాతో పాటు ఓ లాయర్ ఆయన్ని కలిసేందుకు జైలు అధికారులు మంగళవారం అనుమతించారు. కొన్నిరోజులుగా ఇమ్రాన్ మరణించారంటూ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వదంతులు వ్యాపించిన విషయం తెలిసిందే. వీటన్నింటినీ అక్కడి ప్రభుత్వం ఖండించింది. అయినప్పటికీ.. ఆయన్ని చూపించాలని, ఆరోగ్య పరిస్థితిపై వివరాలు వెల్లడించాలని మద్దతుదారులు డిమాండ్ చేశారు. ఇమ్రాన్‌ను కలిసేందుకు అనుమతించాలని కుటుంబ సభ్యులు కోరారు. అందుకు జైలు అధికారులు మంగళవారం వరకూ నిరాకరిస్తూ వచ్చారు. దీంతో ఇమ్రాన్ పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్ ఏ ఇన్సాఫ్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే ఇమ్రాన్‌ను కలిసేందుకు అధికారులు అనుమతించారు.

# గ్రేటర్ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు తోడ్పాటు అందించాలి

### శెట్టిపల్లి కి సంబంధించి పట్టాలు త్వరితగతిన లబ్ధిదారులకు అందించాలి

### రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, స్టాంప్స్ శాఖా మాత్యులు మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్




**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, డిసెంబర్,02:**

గ్రేటర్ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు తోడ్పాటు అందించాలని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, స్టాంప్స్ శాఖా మాత్యులు మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ కోరారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్లో విసి హాల్ నందు జిల్లా అభివృద్ధి కార్యక్రమాలపై నిర్వహించే జిల్లా సమీక్ష సమావేశ కార్యక్రమం జిల్లా ఇంచార్జ్ మంత్రి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు మాట్లాడుతూ .. రాష్ట్ర ముఖ్యమంత్రి తిరుపతి జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ప్రస్తుతం 30.174 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉందని, దీన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకుఅదనంగా 270.23 చదరపు కిలోమీటర్ల కు విస్తరించాల్సి ఉందన్నారు. ఇందుకోసం జిల్లాలోని ప్రజాప్రతినిధులు తమ సంపూర్ణ తోడ్పాటును అందించాల్సి ఉందన్నారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ శెట్టిపల్లి సమస్యను పరిష్కరించడం జరిగిందని ఇందుకు సంబంధించి నిర్ణీత గడువులోగా సంబంధిత లబ్ధిదారులకు పట్టాలను అందజేయాలన్నారు. జనవరి 2026 సంవత్సరంలో ఫ్లెమింగో ఫెస్టివల్ ను మరింత ఘనంగా నిర్వహించాలని సూచించారు. అందరికీ ఇల్లు కార్యక్రమానికి సంబంధించి భూ సేకరణ కోసం ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించాలన్నారు. టిడ్కో గృహాలకు సంబంధించి సంబంధిత మంత్రితో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. తిరుపతి నియోజకవర్గంలో 22ఏలో ఉన్న భూములు ఎండోమెంట్ పరిధిలో లేకుంటే అలాంటి భూములు 22ఏ నుండి తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి ఆర్డీఓ కార్యాలయాల నిర్మాణానికి, కోట, వాకాడు, బాలాయపల్లి, వెంకటగిరి,ఒజిలీ ,పెల్లకూరు,సత్యవేడు,తొట్టంబేడు, నాగలాపురం, నారాయణవణం కార్యాలయాల మరమ్మతులకు రానున్న బడ్జెట్లో నిధులు కేటాయించేలా చర్యలు చేపడతామన్నారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ.... మొంతా తుఫాను సందర్భంగా జిల్లాలో తీసుకున్న తుఫాను నివారణ చర్యలలో భాగంగా 36 రిలీఫ్ క్యాంపులు ఏర్పాటు చేశామని, 627 కుటుంబాలకు156.75 క్వింటాళ్ల బియ్యాన్ని, మత్స్యకారులకు చెందిన 4098 కుటుంబాలకు 2049 క్వింటాళ్ల బియ్యాన్ని,2295 చేనేత కుటుంబాలకు1147.50 క్వింటాళ్ల బియ్యాన్ని అందించామన్నారు. తుఫాన్ సందర్భంగా 70 రోడ్లు దెబ్బతిన్నాయన్నారు. నవంబర్ ఆరో తేదీన కెవిబి పురం మండలం, ఓలూరు రాయలచెరువు తెగిపోవడంతో పోలీసు, రెవెన్యూ ,ఇతర జిల్లా అధికారుల సమన్వయంతో సకాలంలో స్పందించి నివారణ చర్యలు చేపట్టామన్నారు.నాలుగైదు రోజుల్లోనే సాధారణ స్థితికి తీసుకురావడం జరిగిందన్నారు.ఇందుకోసం 3.50 కోట్ల రూపాయల నష్టపరిహారాన్ని అందించామన్నారు. శెట్టిపల్లి కి సంబంధించి కార్యాచరణ ప్రణాళికను రూపొందించామని, ఈనెల 22వ తేదీలోగా అన్ని పనులను పూర్తి చేసి పట్టాలను కూడా లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. అలాగే గ్రేటర్ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కోసం 10 లక్షల జనాభా ఉండేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి సూచించారన్నారు. ఇందుకోసం తిరుపతి రూరల్, చంద్రగిరి, రేణిగుంట ,ఏర్పేడు, ఆర్ సి పురం లకు చెందిన 63 గ్రామపంచాయతీలను కార్పొరేషన్ లో కలిపేందుకు ప్రతిపాదించామని 13 గ్రామ పంచాయతీలు మాత్రమే ఆమోదం తెలిపారన్నారు. హాతీ రాంజీ మఠం సంబంధించి నివేదికను ప్రభుత్వానికి పంపుతున్నామన్నారు. జిల్లాలో అందరికీ ఇల్లు కార్యక్రమంలో గృహాలను మంజూరు చేసేందుకు భూసేకరణకు వెళ్లాల్సి వస్తుందన్నారు. స్వర్ణముఖి నది ,తొండవాడ ప్రాంతాలలోని ఆక్రమణలను తొలగించేందుకు సర్వే చేపడుతున్నామన్నారు. అలాగే స్వర్ణముఖి నది సుందరీ కరణ చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా సూచించారన్నారు. సింహాచలం కండ్రిగ రిజర్ ఫారెస్ట్ ల్యాండ్ ఉందని, ఇంతకుముందు ఆ గ్రామస్తులకు డీకేటి పట్టా ఇచ్చారని, అయితే ఇటీవల కోర్టు వాటిని రద్దుచేసి ఇతర ప్రాంతాల్లో పట్టాలు ఇవ్వాలని సూచించారన్నారు. ఇందుకోసం సుమారు 200 ఎకరాల భూమి ఇవ్వాల్సి ఉంటుందన్నారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరు పరిధిలోని కలువాయి మండలాన్ని అలాగే నెల్లూరు రెవిన్యూ డివిజన్ పరిధిలోని సైదాపురం ,రాపూర్ మండలాలను తిరుపతి జిల్లాలోని గూడూరు రెవెన్యూ డివిజన్ లో కలిపేందుకు గజట్ నోటిఫికేషన్ జారీ చేశామన్నారు. 2026 జనవరి నెలలో ఫ్లెమింగో ఫెస్టివల్ను పెద్ద ఎత్తున చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో సుమోటోగా కాస్ట్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ 2,32,955 మందికి చేశామన్నారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఏర్పేడు-పూడి మధ్య బైపాస్ లైను, గూడూరు - రేణిగుంట మధ్య మూడవ లైను, తిరుపతి - కాట్పాడిమధ్య డబుల్ లైన్ ,అలాగే సదరన్ రైల్వే పరిధిలో అరక్కోణం- రేణిగుంట మధ్య మూడు మరియు నాలుగు లైన్లు, గుమ్మిడి పూండి- గూడూరు మధ్య మూడు, నాలుగు లైన్లు6666.35 కోట్ల రూపాయలు ఖర్చుతో నిర్మించనున్నారని వీటి భూసేకరణ కోసం నిర్దిష్ట సమయాన్ని నిర్దేశించుకుని 2026 మార్చి 31 లోపు భూసేకరణను పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో ఖాళీగా ఉన్న 16 తాసిల్దార్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. అలాగే జిల్లాలో విఐపి మరియు వివిఐపి కార్యక్రమాలకు చెల్లించాల్సిన 6.45 కోట్ల రూపాయల నిధులను విడుదల చేయాలని మంత్రిని కోరారు.సమీక్షా సమావేశం అనంతరం పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లా సమీక్షా కమిటీ మీటింగ్ గౌరవ ఇంచార్జ్ మంత్రివర్యులు మరియు రెవెన్యూ శాఖా మాత్యులు అనగాని సత్య ప్రసాద్ గారి అధ్యక్షతన జరిగిందన్నారు. ఈ సమావేశంలో అన్ని నియోజకవర్గ శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా అధికారుల సమక్షంలో అన్ని రకాల సమస్యలపై సమీక్షించడం జరిగిందన్నారు. సుమారు నాలుగు గంటల పాటు జరిగిన ఈ సమీక్షలో ప్రతి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యేలు మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అదేవిధంగా అధికారులకు కూడా ప్రతి సమస్యను తగిన సమయంలో ఏ విధంగా పరిష్కారం చేయాలి అనే నిజంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది అన్నారు. మంత్రిగారు సమస్యలు ఏ విధంగా పరిష్కరించాలో అధికారులకు సూచించామన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు మాట్లాడుతూ.. ఈరోజు జరిగిన సమావేశంలో దాదాపుగా 36 శాఖలపై అధ్యయనం చేయడం జరిగిందన్నారు. మునుపటి రివ్యూలో ఏమైనా పరిష్కారం కానీ సమస్యలు ఇంకా ఉంటే ఎలా చేస్తే బాగుంటుంది చర్చించుకొని ఒక కార్యచరణ రూపొందించుకొని వాటిని పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతిని గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ చేయాలని ముఖ్యమంత్రి గారు ఎప్పటినుంచో అంటున్నారని మున్సిపల్ కౌన్సిల్ లో కూడా అప్రూవల్ రావడం జరిగిందన్నారు. రాబోయే తరాలకు మంచి చేయాలని గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఎప్పుడు ఆలోచిస్తూ ఉంటారని అన్నారు. తిరుపతి గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ అనేది ఒక మంచి పరిణామంగా భావించాలన్నారు. అలాగే ఇటీవల సంభవించిన ప్రకృతి వైపరీత్యాలు అయిన మొంతా తుఫాను, రాయల చెరువు సంఘటనలలో అధికార యంత్రాంగం మరియు ప్రజాప్రతినిధులు అందరూ ఎక్కడ కూడా నష్టం లేకుండా ముఖ్యమంత్రి గారు ఆశించినట్టుగా క్షేత్రస్థాయిలో అమలు చేసి ప్రాణ నష్టం లేకుండా చూడడం అభినందనీయమన్నారు. మరీ ముఖ్యంగా రాయల చెరువు కు గండిపడటంతో 9 అడుగుల నీళ్లు రావడం నిజంగా చాలా ఆశ్చర్యకరమైన విషయం అని ఇలాంటి సందర్భాల్లో కూడా అక్కడ ఉన్నటువంటి ఎస్పై కావచ్చు అతని కింద ఉన్నటువంటి కానిస్టేబుల్స్ ఇంకా పిఎస్ఐ అందరూ కూడా స్పాంటేనియస్ గా స్పందించి సైరన్లు వేసి అందరిని కూడా సురక్షితంగా తరలించినందుకు వాళ్ళందరినీ కూడా అభినందించాలన్నారు. అలాగే రెవెన్యూ సిబ్బంది కూడా సకాలంలో అక్కడికి వెళ్లి ఎలాగైతే మంతా తుఫానులో అందరిని ఆదుకున్నారో రాయల చెరువు సంఘటనలో కూడా భాగమై అక్కడున్న వారిని రక్షించడం అభినందించదగ్గ విషయం అన్నారు. వారు రీ లొకేషన్ కోరుకుంటున్నారని కలెక్టర్ గారు తమ దృష్టికి తెచ్చారని అది గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి భవిష్యత్తులో అలాంటివి జరగకుండా ఉండటానికి కావలసినటువంటి చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే గౌరవ ముఖ్యమంత్రి గారు హెల్తీ వెల్దీ ఎన్విరాన్మెంట్ ఉండాలని ఎకో సిస్టం ఉండాలని ఉద్దేశంతో గత సంవత్సరం సూళ్లూరుపేటలో ఫ్లెమింగో ఫెస్టివల్ నిర్వహణ చేపట్టడం జరిగిందన్నారు. ఇదే తరహా రాష్ట్రవ్యాప్తంగా చాలా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. మరిన్ని కార్యక్రమాలు తిరుపతిలో చేపట్టాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి గారు ఆలోచిస్తున్నారని అందులో భాగంగానే పర్యాటకులను ఆకట్టుకునే విధంగా నదులు చెరువులు సుందరీకరణ చేపట్టి వారు రెండు మూడు రోజులు పర్యటించడానికి వీలుగా వసతి సౌకర్యం కల్పించాలని ఆలోచన దృక్పథంలో ఉన్నారని అన్నారు. తిరుపతిలో రెవెన్యూ పరిశ్రమల ద్వారా 40 శాతం వస్తే పర్యాటకం ద్వారా 60% వస్తోందని 40% రెవెన్యూని బలపరుస్తూ పర్యాటక రంగాన్ని కూడా అభివృద్ధి పరచాల్సి ఉందని అన్నారు. రెవిన్యూ సమస్యలైన మఠం భూములు, దేవాలయ భూములు ఉన్నాయో వీటిపై రెవెన్యూ, దేవాదాయ శాఖ మంత్రివర్యులు సమక్షంలో సమావేశాలు నిర్వహించి న్యాయపరమైన సలహాలను తీసుకుని ముందుకెళ్తామన్నారు. తిరుపతి జిల్లాలో అటవీ భూముల్లో బౌండరీస్ డిస్ప్యూట్స్ చాలా ఉన్నాయని అక్కడ పేదవాళ్లు చాలా ఇబ్బంది పడుతున్నారని పేదవాడి హక్కులు కూడా కాపాడే దిశలో తప్పకుండా ముందుకు వెళ్తామని తెలిపారు. మరి ముఖ్యంగా లా అండ్ ఆర్డర్ సమస్య లో మేజర్ గా ఉన్నటువంటి సమస్య గంజాయి కాబట్టి ఎస్పీ గారు అద్భుతంగా ఈ సమస్యపై ఉక్కు పాదం మోపారని, ఎక్కడ కూడా యువత చెడుత్రోవ పట్టకూడదనే ఉద్దేశంతో గంజాయి తరలింపులపై దృష్టి పెట్టి అట్టివారిపై కఠినతరమైన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. రౌడీయిజం అనేది లేకుండా రౌడీయిజం ఉండకూడదు అనే లక్ష్యంతో పోలీసు వారు కూడా అద్భుతంగా పనిచేస్తున్నారని అన్నారు. హంద్రీనీవా నుంచి కళ్యాణి డాం కి ఎలాగైతే 126 కోట్ల రూపాయలతో దానిద్వారా రాబోయే రోజుల్లో చుట్టుపక్కల చెరువులు కూడా తద్వారా తిరుపతి చుట్టుపక్కల నీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అలాగే ఎప్పటినుంచో ఉన్నటువంటి శెట్టిపల్లి సమస్య ను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా అధ్యయనం చేసి పరిష్కారం అయ్యే విధంగా కలెక్టరు మరియు కమిషనర్, తుడా చైర్మన్ గారు పక్క ప్రణాళికతో ముందుకు వచ్చి అక్కడ ఉన్న ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని, అలాగే శెట్టిపల్లిని ఒక మోడల్ టౌన్షిప్ గా అభివృద్ధి చేస్తామన్నారు. తిరుపతి పట్టణవాసులు రైల్వే జోన్ కావాలని అడుగుతున్నారని దీనిపై ముఖ్యమంత్రి గారు ప్రయత్నాలు చేస్తున్నారని ఈ సంవత్సరంలో మన రాష్ట్రానికి సుమారు 6000 కోట్లతో ఘనమైనటువంటి రైల్వే ప్రాజెక్టు రావడం చాలా హర్షనీయమన్నారు. రైతులు కూడా ఎక్కడా బాధపడకుండా యూరియా కూడా సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి ఒక రైతుకి ఎకరాకు మూడు బస్తాలు అందేటట్లుగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ ఉందన్నారు. గూడూరు నియోజకవర్గం నెల్లూరులో కలపాలని గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు కోరారని భౌగోళికంగా గూడూరు నెల్లూరు దగ్గర ఉన్నప్పటికీ కూడా వివిధ కారణాల రీత్యా గూడూరుని తిరుపతిలో కలపడానికి కారణాలు ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, దుగ్గరాజపట్నం పోర్టు అభివృద్ధి దిశగా ఉంది కనుక రానున్న రోజుల్లో తిరుపతి మరింత అభివృద్ధి చెందడానికి ఇది కీలకం కానుందని అన్నారు. ఐదు మండలాలకు సంబంధించి గూడూరుకు నేషనల్ కనెక్టివిటీ ఉన్నదని అన్నారు. దీనిపై ఇంకా అబ్జెక్షన్స్ ఉంటే పెట్టుకోవచ్చని అది గౌరవ ముఖ్యమంత్రి గారు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎమ్. ఎల్. సిలు బల్లి కల్యాణ చక్రవర్తి, సిపాయి సుబ్రహ్మణ్యం, చంద్రగిరి, సూళ్లూరుపేట, తిరుపతి, శ్రీకాళహస్తి, సత్యవేడు, వెంకటగిరి, గూడూరు ఎమ్మెల్యేలు పులిపర్తి నాని అరణి శ్రీనివాసులు, బొజ్జల సుధీర్ రెడ్డి, నెలవల విజయశ్రీ, కోనేటి ఆదిమూలం, రామకృష్ణ, పాశం సునీల్ కుమార్, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, క్లీన్ అండ్ గ్రీన్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహా యాదవ్, డి సి సి చైర్మన్ రాజశేఖరరెడ్డి, వన్నియకుల క్షత్రియ కోఆపటివ్ చైర్మన్ రాజన్, డిసి ఎమ్ సి చైర్మన్ నాగేశ్వరావు, ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీహరి రావు, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివ బెస్త కార్పొరేషన్ చైర్మన్ శ్రీధర్ బొమ్మన, ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఇంచార్జి జాయింట్ కలెక్టర్ మరియు మునిసిపల్ కమీషనర్ ఎన్ మౌర్య, ట్రైని కలెక్టర్ సందీప్ రఘు వాన్సీ, జిల్లా అటవీ శాఖ అధికారి సాయి బాబా, జిల్లా రెవెన్యూ అధికారి జి నర్సింహులు, తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్టీవోలు రామ్మోహన్, బానుప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోజమాండ్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి విక్రమ్ కుమార్ రెడ్డి, డీపీ ఓ సుశీలా దేవి, డ్వామా పిడి శ్రీనివాసరావు, సి పి ఓ వెంకటేష్, డి ఎమ్ అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, డి ఈ ఓ, కుమార్, ప్రసాద్ రావు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్లు విజయ్ భరత్ రెడ్డి, ఎల్. శివకుమార్, ఎక్సైజ్ నాగమల్లేశ్వర రావు, ల్యాండ్ అండ్ సర్వే శాఖ అధికారి, అరుణ్ కుమార్, ఆర్ టి ఓ మురళి మోహన్, ఆర్ అండ్ బి ఎస్ ఇ రాజా నాయక్ విద్యుత్ శాఖ, సివిల్ సప్లై, డి ఎల్ డి ఓ, సంక్షేమ శాఖ అధికారులు, మునిసిపల్ అధికారులు, రిజిస్ట్రేషన్ శాఖ అధికారి, గృహనిర్మాణ శాఖ, పశు సంవర్ధక శాఖ, రవాణా శాఖ, అగ్నిమాపక శాఖ అధికారి, వ్యవసాయశాఖ అధికారి, టూరిజం, జిల్లా అధికారులు.

# ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ!

**మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్**

**ఉత్తేజిత న్యూస్ సి.బెళగల్ డిసెంబర్ 02**



మండలంలోని పోలకల్ గ్రామంలోని రైతు సేవ కేంద్రం,మరియు అన్నపూర్ణ ఫర్టిలైజర్ దుకాణాలను మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఎరువు పురుగుమందులను శాంపుల్స్ నమూనాలను తీయడం జరిగింది. ఈ నమూనాలను తిరుపతి మరియు తాడేపల్లిగూడెం ల్యాబ్ లకు పంపుతున్నట్లు తెలియజేశారు. మండల కార్యాలయంలోని అన్ని గ్రామాల రైతు సేవా కేంద్రాలలో అన్ని గ్రామ రైతు సేవ కేంద్ర అధికారులతో రబీలో సాగుచేసేటువంటి పంటలను మరియు కార్యాచరణ ప్రణాళికను గురించి పలు అంశాలను గ్రామ వ్యవసాయ అధికారులతో వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు, ఆర్ఎస్కే ఇన్చార్జెస్,ఎంపీఈఓలు పాల్గొన్నారు

# నీటిపారుదల సలహా మండలి సమావేశం

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు డిసెంబర్ 2:**




నంద్యాల జిల్లా కలెక్టరేట్లోని పి.జి.ఆర్.ఎస్ హాలులో మంగళవారం జిల్లా కలెక్టర్ రాజకుమారి అధ్యక్షతన నీటిపారుదల సలహా మండలి సమావేశం జరిగింది.ఈ సమావేశంలో నందికొట్కూరు నియోజకవర్గ శాసనసభ్యులు గిత్త జయసూర్య పాల్గొన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, అలాగే రోడ్లు%-%భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బి.సి. జనార్దన్ రెడ్డి ప్రధాన అతిథులుగాహాజరయ్యారు.అలాగే పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితమ్మ, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, ఇతర ప్రజాప్రతినిధులు మరియు ఇరిగేషన్ శాఖాధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# 9 వ రాష్ట్ర మహాసభలు. జయప్రదం కావాలని.

**:అభ్యుదయ వాది సామాజిక కార్యకర్త. బైక్ ర్యాలీ ప్రారంభించిన.**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు డిసెంబర్ 2 :**



డిసెంబర్ 6 7 కడప నగరంలో జరుగు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ 9వ రాష్ట్ర మహాసభలు జయప్రదం కావాలని అభిదయ వాది సామాజిక కార్యకర్త గుజ్జుల గౌరీశ్వర్ నాయుడు బైక్ ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ 9వ. రాష్ట్ర మహాసభలు. రాయలసీమ జిల్లా అయినటువంటి కడప నగరంలో జరగడంశు భప్రణామణి.రాయలసీమ.ప్రాంతంలోని సమస్యల పైన పెండింగ్ ప్రాజెక్టులు రైతాంగ సమస్యల పైన నిరుద్యోగ సమస్య పైన దీనితోపాటు ఉత్తర కోస్తాంధ్రలో సమస్యల పైన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పైన ఈ మహాసభలో చర్చ జరగాలని ఆయన ఆకాంక్షించారు కమ్యూనిస్టు పార్టీలు నిరంతరం ప్రజా సమస్యల కోసం పనిచేస్తాయని ప్రజా సమస్యల ఎజెండాగా పెట్టుకుని ప్రభుత్వాలపైన పోరాడుతారని ఎటువంటి త్యాగాలకైనా వెనకాడరని ఎర్రజెండా పేదల పక్షాన దేశ రాష్ట్ర జిల్లా తాలూకా గ్రామ నాయకులు పోరాటస్ఫూర్తితో పని చేస్తారని. మాలాంటి అభ్యుదయ భావజాలం సామాజిక కార్యకర్తలం మీరు చేసేటువంటి పోరాటాలకు మా వంతు కర్తవ్యం గా ముందుండి మద్దతు తెలియజేస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ.(ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి. పిక్కిలి వెంకటేశ్వర్లు. జిల్లా నాయకులబీబీ. ముత్తు జాబి వేల్పుల ఏసన్న .టీ నరసింహులు కాటపోగు.సామన్న. చెరుకు చెర్ల గాబ్రియల్ ఎం వెంకట స్వామి. యువజన నాయకులు. కె కర్ణాకర్ శాంతరాజు అనిల్ కుమార్ దావీదు తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణకొట్కూరులో సీజ్ చేసిన వాహనాల వేలం

**డిసెంబర్ 5న స్టేషన్ ప్రాంగణంలో విక్రయం..**

**ఉత్తేజిత ప్రతినిధి 02**




నంద్యాల జిల్లా ఎస్పీ మరియు డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు బ్రాహ్మణకొట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో సారాయి, లిక్కర్ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను బహిరంగ వేలం ద్వారా విక్రయించేందుకు పోలీసులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మొత్తం 10 వాహనాల వేలం డిసెంబర్ 5వ తేదీ ఉదయం 11 గంటలకు పోలీస్ స్టేషన్ ఆవరణలో జరగనుంది.వేలంలో పాల్గొనదలచిన ఆసక్తి గల వ్యక్తులు ముందస్తుగా స్టేషన్ను సంప్రదించి అవసరమైన ధరావతి చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని ఎస్సై తిరుపాలు తెలిపారు.

# చింతపల్లిలో పత్తి గులాబీ పురుగు నియంత్రణపై శిక్షణ, ఇన్పుట్ల పంపిణీ..



**ఉత్తేజిత ప్రతినిధి. నందికొట్కూర్. డిసెంబర్. 2025**

నంద్యాల జిల్లా మిడ్తూరు మండలం చింతపల్లి గ్రామంలో పత్తి పంటలో గులాబీ రంగు పురుగు యాజమాన్యంపై శిక్షణ మరియు ఇన్పుట్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో RARS నంద్యాల ప్రధాన శాస్త్రవేత్త డా. కే. అశోక్ కుమార్, శాస్త్రవేత్తలు ఎం. శివరామకృష్ణ, కె. మోహన్ విష్ణువర్ధన్, ADA గిరీష్, మండల వ్యవసాయ అధికారి పీరు నాయక్, వ్యవసాయ విస్తరణ అధికారులు అశోక్, మల్లికార్జున రెడ్డి, VAA లు హరిత, అబ్దుల్, కాజా అశోక్, శ్రీను మరియు రైతులు పాల్గొన్నారు. శాస్త్రవేత్తలు మాట్లాడుతూ పత్తిలో గులాబీ రంగు పురుగు నివారణకు సమగ్ర సస్యరక్షణ పద్ధతులు, సరైన విత్తన రకాల ఎంపిక, లింగాకర్షణ బుట్టల వినియోగం అవసరమని సూచించారు. ఈ సందర్భంగా రైతులకు క్రిమిసంహారక మందులు మరియు లింగాకర్షణ బుట్టలను పంపిణీ చేశారు. ADA గిరీష్ ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించవచ్చని తెలిపారు. MAO పీరు నాయక్ ప్రస్తుత పంటల వ్యవసాయ యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు.

ఉత్తేజిత దినపత్రిక

# దెబ్బతిన్న పండ్ల తోటను పరిశీలించిన జె.సి నూరూల్ క్వామర్

**తుగ్గలి: ఉత్తేజిత న్యూస్:**





జియో మైసూర్ సంస్థ యొక్క బంగారు వేలికితీత కార్యకలాపాల వలన నీరు, గాలి కలుషితమై జియో మైసూర్ సంస్థ చుట్టుపక్కల గల తోటలు,పంట పొలాలు పూర్తిగా దెబ్బతింటున్నాయని బిజెపి స్టేట్ సెక్రటరీ గీతా మాధురి,కిసాన్ మోర్చా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ హేమ సుందర్ రెడ్డిలు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో మంగళవారం రోజున కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ నూరూల్ క్వామర్ దెబ్బతిన్న పండ్ల తోటను పరిశీలించారు.తుగ్గలి మండల పరిధిలోని గల బోల్లవానిపల్లె గ్రామ రైతుల ఫిర్యాదు మేరకు దెబ్బతిన్న జామ,సపోటా తదితర పండ్ల తోటలను పరిశీలించి,రైతుల ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ తో రైతులు మాట్లాడుతూ జియో మైసూర్ సంస్థ ఉత్పాదక పదార్థాల వలన సంస్థ చుట్టుపక్కల నీరు,గాలి కలుషితమవుతున్నాయని వారు తెలియజేశారు.కలుషితమైన నీరు చెట్లకు అందించడం ద్వారా మొక్కలు ఎరుపు రంగులో మారి కాయ దశలో నేలకు రాలిపోతున్నాయని వారు తెలియజేశారు.జియో మైసూర్ సంస్థ నుండి వెలువడే పెద్ద పెద్ద శబ్దాల ద్వారా చుట్టుపక్కల గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నామని వారు తెలియజేశారు.త్రాగే నీరు కూడా కలుషితమవుతుందని వారు తెలియజేశారు.పూత,పింజ దశలో కాయరాలిపోవడం ద్వారా తీవ్ర నష్టం కలుగుతుందని వారు జాయింట్ కలెక్టర్ కు వివరించారు.అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జియో మైసూర్ సంస్థ చుట్టుపక్కల పరిసర ప్రాంతాలలో భూ పరీక్షలు,నీటి పరీక్షలు తదితర పరీక్షలను సంబంధిత అధికారుల నిర్వహించి అధికారుల అందజేసిన నివేదిక అనంతరం సమస్యలను తెలుసుకొని రైతుల సమస్యలను పరిష్కరిస్తామని జాయింట్ కలెక్టర్ హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్, తుగ్గలి తహసిల్దార్ రవి,ఆర్ఐ వెంకటరాముడు,మండల సర్వేయర్ సుధాకర్, వీఆర్వోలు రంగన్న,రాజేశ్వరి,విలేజ్ సర్వేయర్ రాజశేఖర్,వీఆర్ఏ రమేష్,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి సేవ 'ట్రెయిన్ ద ట్రైనీస్' శిక్షణా కార్యక్రమం ప్రారంభం

## శ్రీవారి సేవకులు హిందూ ధర్మానికి బ్రాండ్ అంబాసిడర్లు
## టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి

**తిరుమల,ఉత్తేజిత ప్రతినిధి, డిసెంబర్ 02.**



రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శ్రీవారి సేవను మరింత బలోపేతం చేయడంలో భాగంగా వారిలోని నైపుణ్యాలను అభివృద్ధి చేయడమే 'ట్రెయిన్ ద ట్రైనీస్' శిక్షణా కార్యక్రమం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశమని టీటీడీ అదనపు ఈవో శ్రీ సి. హెచ్. వెంకయ్య చౌదరి అన్నారు.మంగళవారం తిరుమలలోని సేవా సదన్%-%2లో గ్రూప్ సూపర్వైజర్ల (మాస్టర్ ట్రైనర్లు)లకు నిర్వహించిన తొలి బ్యాచ్ 'ట్రెయిన్ ద ట్రైనీస్' శిక్షణా కార్యక్రమానికి ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీవారి సేవకులు హిందూ ధర్మానికి బ్రాండ్ అంబాసిడర్లు అని చెప్పారు. దేశవిదేశాల నుండి తిరుమలకు విచ్చేస్తున్న భక్తులకు సేవ చేయడంలో శ్రీవారి సేవకుల పాత్ర అత్యంత కీలకమైనది తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా తమ తమ ప్రాంతాల్లోని శ్రీవారి సేవకులకు గ్రూప్ సూపర్వైజర్లు శిక్షణ ఇచ్చేందుకు ఆంధ్ర ప్రదేశ్ ప్లానింగ్ డిపార్ట్మెంట్, ఐఐఎం%-%అహ్మదాబాద్ నిపుణులు శిక్షణ మాడ్యూల్‌లను రూపొందించినట్లు చెప్పారు.ఈ శిక్షణలో వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యాల పెంపు, కమ్యూనికేషన్, భక్తులతో నడవడిక, నాయకత్వ లక్షణాలు, టీటీడీ చరిత్ర, శ్రీవారి సేవ ప్రాముఖ్యత, పురాణాల పరిజ్ఞానం తదితర అంశాలు ఉంటాయన్నారు. దీనికోసం ఆయా అంశాల్లో నిష్ణాతుల ద్వారా శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశామని చెప్పారు.ఈ శిక్షణ పొందిన గ్రూప్ సూపర్వైజర్లు తమ ప్రాంతాల్లో శ్రీవారి సేవకు నమోదు చేసుకున్న శ్రీవారి సేవకులకు సేవకు రాకమునుపే శిక్షణ అందించి వారిని భక్తులకు ఉన్నతమైన సేవలు అందించే విధంగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ఆయన తెలిపారు.ఈ శిక్షణ తరగతుల సారాన్ని గ్రహించి, ఇతర సేవకులను కూడా సమర్థవంతంగా తీర్చిదిద్దాలని గ్రూప్ సూపర్వైజర్లలకు సూచించారు.ఈ కార్యక్రమంలో పండితులు డా. మేడసాని మోహన్, డా. దామోదర్ నాయుడు, డా. శ్రీనివాస్, టీటీడీ ఛీఫ్ వీఆర్వో డాక్టర్ టి.రవి, పీఆర్వో (FAC) కుమారి నీలిమ, సేవా సదన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మర్రికుంట చెరువులో మట్టి తరలింపును - అడ్డుకున్న గ్రామస్థులు

**బేతంచెర్ల : ఉత్తేజిత ప్రతినిధి**



బేతంచెర్ల మండల పరిధిలోని ఎం. పెండేకల్లు గ్రామ పంచాయతీలోని మర్రికుంట వెంకటగిరి గ్రామాల మధ్యన గల చెరువులోఉన్న మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని గ్రామల రైతులు ట్రిప్పర్లను మంగళవారం అడ్డుకున్నారు.గత మూడు రోజుల నుండి చెరువులోని మట్టిని ఇటాచి ద్వారా తవ్వకాలు జరిపి ఉలిందకొండలోగల ఇటికలబట్టిలకు తరలిస్తుండడంతో మా పంచాయతీ పరిధిలోచెరువులోమట్టిని ఎవరి అనుమతి తీసుకొని తరలిస్తున్నారని అడ్డుకున్నారు.మా పొలాలకు మట్టిని తీసుకువెళ్లాలంటే అధికారులు అనుమతులు ఇవ్వకుండా అనేక కారణాలు చెబుతూ అడ్డుకునే అధికారులు హిటాచి పెట్టి బయట వ్యక్తులు తరలిస్తున్న అడ్డకోకపోవడం ఎంతవరకు సమంజసంమని రైతులు ప్రశ్నించారు.ఈ విషయాన్ని సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రైతులు జిల్లా కలెక్టర్ రాజకుమారి దృష్టికి తీసుకెళ్లగా మీ చెరువులో తవ్వుకోవడానికి ఎవరికి అనుమతి ఇవ్వలేదని తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని అనుమతులు ఇచ్చిన భూగర్భ గనుల శాఖ అధికారులను ఆదేశించారు కానీ యధావిధిగా తవ్వకాలు జరుగుతుండడంతో ఎం పెండేకల్లు మర్రికుంట వెంకటగిరి రేపల్లె రైతులు తవ్వకంను రైతులు అడ్డుకున్నారు.సమస్యను మరల కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని రైతులు తెలిపారు.ఈ విషయంపై భూగర్భ గనుల శాఖ ఏడి రాజగోపాల్ రెడ్డినీ వివరణ కోరగా మైనర్ ఇరిగేషన్ అధికారులు అనుమతి తీసుకొని రావడంతో కర్నూలు జిల్లాలోని కల్లూరు మండలం ఉలిందకొండ గ్రామానికి చెందిన పి. నాగభూషణంకు చెందినచెందిన ఎన్వీఆర్ బ్రిక్స్ కు కొన్ని రోజుల క్రితం 1000 క్యూబిక్ మీటర్లకు, గతవారం క్రితం మరో 1000 క్యూబిక్ మీటర్లకు అనుమతి ఇచ్చినట్లు తెలిపారు.మైనర్ ఇరిగేషన్ భూగర్భ గనుల శాఖ అధికారులు చెరువులో మట్టి తవ్వుకోవడానికి అనుమతులు ఇచ్చిన మట్టి తవ్వకాలు జరుగుతున్న ప్రదేశం వద్ద రెవెన్యూ అధికారులు పంచాయతీ కార్యదర్శి ఎవరు లేకపోవడంతో తవ్వకాలకు లెక్కపక్క ఉండదని విషయం తేట తెల్లం అవుతుంది పెద్ద ఎత్తున ట్రిప్పర్ల ద్వారామట్టి తరలిపోతుండడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మర్రికుంటా గ్రామానికి చెందిన రైతు నాగిరెడ్డి,కుళాయి,చిన్న జంగం రెడ్డి,వీరారెడ్డి, నారాయణ,గోపాల్,సుబ్బయ్య తదితరులు మాట్లాడుతూ గతంలో పశువులు ఎక్కువగా ఉండటం వలన పేడ ఎరువు ఉండటం వలన సమస్య ఉండేది కాదు ప్రస్తుతం పశువుల లేకపోవడంతో పంట పొలాలు భూసారం తగ్గిపోతున్నాయి రెండు మూడు సంవత్సరాలకు ఒక్కసారి చెరువు మట్టిని తోలుకోవడం వలన పంటలు దిగుబడి వస్తుంది ఇటుకల బట్టి లకు చెరువు మట్టిని తరలిస్తే మా పొలాలకు మట్టి ఎక్కడ నుంచి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం మళ్ళీ కలెక్టర్ కు వినతిపత్రాన్ని ఇవ్వడానికి గ్రామస్థులు వెళ్లారు.

# అక్రమ ఎర్రమట్టి తరలింపు పరిశీలన

**ఉత్తేజిత న్యూస్ సి.బెళగల్ డిసెంబర్ 02**



మండలంలోని కంబదహల్ గ్రామంలో గత రెండు రోజుల నుండి అక్రమంగా కొండల నుండి ఎర్ర మట్టిని తరలిస్తున్నారని గ్రామ ప్రజల ఫిర్యాదు మేరకు, అక్రమ ఎర్ర మట్టి తరలింపు ప్రదేశాలను పరిశీలించడానికి మైనింగ్ ఏడి కే వెంకటేశ్వర్లు సిబ్బందితో కమ్మదహల్ గ్రామానికి వచ్చారు. గ్రామంలో పలుచోట్ల ఎర్ర మట్టిని తోలిన ప్రదేశాన్ని, ఎవరైతే ఎర్ర మట్టిని తోలుకున్నారో వారి ప్రాంతాలను పరిశీలించి ఎర్ర మట్టిని కొలతలతో అంచనా వేశారు. తహసిల్దార్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ అక్రమ ఎర్ర మట్టి రవాణాను ఉన్నతాధికారులకు నివేదికను పంపిస్తామని తెలిపారు.ఈ పరిశీలనలో మైనింగ్ ఏడి,కే వెంకటేశ్వర్లు,మైనింగ్ టిఏలు, దిలీప్,బాలు నాయక్,తహసిల్దార్ వెంకటలక్ష్మి,ఆర్.ఐ జి.తరుణ్,వీఆర్వోలు, చంద్రశేఖర్,వెంకటేశు ,లక్ష్మన్న,రఫీ,తలార్లు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు తహసిల్దార్ కార్యాలయం ప్రధాన ముఖద్వారం దగ్గర కాలువ పై ఉన్న ఇనుపరాడ్లను తొలగించాలి

**సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు డిసెంబర్ 2 మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ముఖద్వారం దగ్గర ఉన్న కాలువ పై ప్రమాదకరంగా ఉన్న ఇనుపరాడ్లను తొలగించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న కోరారు.మంగళవారం నాడు ఎమ్మిగనూరు తహసీల్దార్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కామ్రేడ్ సత్యన్న మాట్లాడుతూ ఎమ్మిగనూరు తహసీల్దార్ కార్యాలయానికి ముఖద్వారం దగ్గర కాలువపై ప్రమాదకరంగా ఇనుపరాడ్లు ఉన్నాయని, తక్షణమే వాటిని తొలిగించాలని అధికారులను కోరారు. తహసీల్దార్ కార్యాలయ ఆవరణలోకి ఎక్కువగా సాయిబాబా గుడి భక్తులు, ఎంపిడిఓ కార్యాలయం,సబ్ -ట్రెజరీ,వ్యవసాయ,అంగన్వాడీ,పోలీసు స్టేషన్ మరికొన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఉండడంతో నిరంతరం రద్దీగా ఉండే ప్రాంతంలో ఇలా ప్రమాదకరంగా మారినా ఇనుపరాడ్ల వలన ముఖ్యంగా పాదచారులు,వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉందని అన్నారు.కావున ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి ప్రజలకు ఇబ్బందికరంగా మారిన ఇనుపరాడ్లను తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు బాలరాజు,బాబు,రాజు,ఈరన్న,వి.బాబు తదితరులు పాల్గొన్నారు.

# గోవిందమ్మ మరణం పట్ల పరమశించిన ఎమ్మెల్యే బీవీ

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**



ఎమ్మిగనూరు డిసెంబర్ 2 మంగళవారం పట్టణం 34వ వార్డు అధ్యక్షుడు బోయ రామకృష్ణ గారిని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి వ్యక్తిగతంగా పరామర్శించారు. కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన ఆయన తల్లి శ్రీమతి బోయా గోవిందమ్మ గారి మరణవార్త తెలుసుకుని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి బాధలో తాము సహభాగులమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు

# ఎమ్మిగనూరు మండలం పెసలదిన్నె గ్రామాన్ని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి సందర్శించారు.

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు డిసెంబర్ 2 మంగళవారం ఈ పర్యటన సందర్భంగా కొ త్త గా మంజూరైన వితంతు పింఛను లబ్ధిదారులకు అందజేశారు. రైతన్న కోసం రైతు భరోసా కార్యక్రమంలో పాల్గొని రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.గ్రామంలో నిర్మించిన కొత్త CC రోడ్డును ప్రారంభించి, మిని గోకుళం షెడ్ నిర్మాణానికి శుభారంభ పూజలు నిర్వహించారు.అలాగే గ్రామంలోని రోడ్లు, చెరువులు, పొలం రాస్తా, డ్రైనేజీలు, తాగునీటి సరఫరా వంటి ప్రజాప్రయోజన సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి సంబంధిత అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గ్రామ ప్రజలకు తల్లికి వందనం, మెగా %DSC%, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రైతు భరోసా మరియు ఇతర ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించారు.గ్రామ అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# తిరుమలలో ఘనంగా చక్రతీర్థ ముక్కోటి

**తిరుమలలో చక్రతీర్థ ముక్కోటి మంగళవారం ఘనంగా జరిగింది. ప్రతి ఏడాదీ కార్తీక మాసంలో చక్రతీర్థ ముక్కోటి నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.**



శ్రీవారి ఆలయ అర్చకులు, పరిచారకులు, భక్తులు ఉదయం మంగళవాయిద్యాల నడుమ ఆలయం నుండి ఊరేగింపుగా చక్రతీర్థానికి చేరుకున్నారు. అక్కడ శ్రీ చక్రత్తాళ్వారుకు, నరసింహస్వామివారికి, ఆంజనేయస్వామివారికి అభిషేకం, పుష్పాలంకారం చేపట్టి హారతి ఇచ్చారు. హారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.స్కంద పురాణం ప్రకారం పద్మనాభ మహర్షి అనే యోగి చక్రతీర్థంలో 12 సంవత్సరాలు తపస్సు చేశాడు. అందుకు సంతసించి శంఖు, చక్ర, గధా భూషితుడైన శ్రీ మహావిష్ణువు ఆతనికి ప్రత్యక్షమై కల్పాంతం వరకు తనకు పూజలు చేయాలని చెప్పి అంతర్ధానమయ్యాడు. పద్మనాభ మహర్షి స్వామి ఆజ్ఞానుసారం చక్రతీర్థంలో తపస్సు చేశాడు. అయితే ఒకనాడు ఓ రాక్షసుడు అతనిని భక్షించడానికి రాగా మహర్షి తిరిగి స్వామివారిని ప్రార్థించాడు. అప్పుడు స్వామి తన చక్రాయుధాన్ని పంపించి ఆ రాక్షసుని సంహరించాడు. అటు తరువాత ఆ మహర్షి శ్రీ సుదర్శన చక్రాన్ని ఆ ప్రాంతంలోనే ఉండి భక్తులకు రక్షణ కల్పించాల్సిందిగా స్వామివారిని కోరాడు. భక్తవల్లభుడైన స్వామివారు తన సుదర్శన చక్రాన్ని ఆ ప్రాంతంలోనే ఉండేలా ఆజ్ఞాపించడంతో ఈ తీర్థం చక్రతీర్థంగా ప్రసిద్ధిగాంచింది.వరాహ పురాణ నేపథ్యంలో తిరుమలలోని శేషగిరులలో వెలసివున్న 66 కోట్ల తీర్థాలలో అత్యంత ముఖ్యమైనవిగా చెప్పబడే సప్త తీర్థాలలో చక్రతీర్థం ప్రముఖ తీర్థంగా భాసిల్లుతోంది.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# ఆదోని జిల్లా చేసేంతవరకు పోరాటం ఆగదు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




ఎమ్మిగనూరు డిసెంబర్ 2 మంగళవారం ఆదోని జిల్లా సాధన జేఏసీ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ భారీ ర్యాలీ అనంతరం సోమప్ప సర్కిల్లో మానవహారం ఏర్పాటు చేయడం జరిగింది లిఈ సందర్భంగా %జీూజ% కన్వీనర్ కమలే గణేష్ ఉదయ్ శేఖర్ ఖాజా కృష్ణ అఫ్రీది రఘు బతకన్నా మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో వెనుకబడినటువంటి పశ్చిమ ప్రాంతమైన ఆదోని ఎమ్మిగనూరు మంత్రాలయం పత్తికొండ ఆలూరు తో కూడినటువంటి నియోజకవర్గలను జిల్లా గా ప్రకటించేంతవరకు పెద్ద ఎత్తున ఉద్యమాలు ఉధృతం చేస్తూనే ఉంటామని వారు అన్నారు ముఖ్యంగా జిల్లా గా ఏర్పడితే విద్య వైద్యం అలాగే వ్యవసాయం ఇంకా మెరుగుపడతాయని అలాగే మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు జిల్లాలకు కేంద్రం ప్రత్యేక గ్రాంట్ విడుదల చేస్తుందని వారు తెలిపారు ఆదోని కొత్త జిల్లాతో టెక్నికల్ కోర్స్ అయినటువంటి ఐఐటి విద్య అందుబాటులోకి వచ్చి కొత్త యూనివర్సిటీ కూడ మంజూరు అవుతాయని వారు ఉద్ఘటించారు కావున రాజకీయ నాయకులు పార్టీలు జిల్లా ఏర్పాటుకై నడుం బిగించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వివిధ విద్యార్థి యువజన ప్రజా మహిళా సంఘాల నాయకులు ఈరమ్మ రాజు మహేంద్ర బలరాం రాజీవ్ నాగరాజు చార్లెస్ రామతీర్థం అమ్రేష్ అనీఫ్ ఏసోబు ఏనుగు బాల సత్యనారాయణ రెడ్డి పిరు భాష

# అప్పులు తీర్చే మార్గాలు ఏవీ !




ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయి కొత్తంగా రెండు తెలుగు రాష్ట్రాలు ఏర్పడి దాదాపు పుష్కరకాలం కావస్తోంది. రెండు రాష్ట్రాల్లో ఇద్దరు సిఎంలు, కొన్ని పొలిటికల్ పదవులు, డిజిపిలు, సిఎస్‌లు ఏర్పడ్డా ఈ రెండు రాష్ట్రాల్లో సాధించిన అభివృద్ధి శూన్యం. ఉమ్మడి ఎపిగా ఉన్ననాటికి నేటికి..సాధించిన అభివృద్ధి ఏదయినా ఉందంటే అది అప్పులు మాత్రమే. రాజకీయ నేతలకు పాలన చేతగాకపోవడం వల్ల రెండు తెలుగు రాష్ట్రాలు దాదాపు 15లక్షల కోట్ల అప్పుల్లో మునిగిపోయాయి. ఈ అప్పులు ఏ అభివృద్ధికి తార్కాణమో పాలకులు చెప్పాలి. దీనికి ఎవరు బాధ్యులో చెప్పాలి. ఉచిత పథకాలతో రాష్ట్రాలను దివాళా తీయిస్తున్న పాలకుల తీరు వల్ల రాష్ట్రాలు ఎప్పటికీ అభివృద్ధి చెందవు. ప్రజలు కడుతున్న విలువైన ట్యాక్స్ మొత్తాలను ఇలా దుబారా చేయడం ఎంతవరకు న్యాయమో ప్రజలే ఆలోచన చేయాలి. ఎంతకాలమీ ఉచిత పథకాలు ఇస్తారో చెప్పాలి. దీనిని ఏ రకమైన అభివృద్ధి అంటామో కూడా తెలపాలి. ఎందుకంటే రోడ్లు వేయడానికి నిధులు లేవు. అభివృద్ధి పనులకు నిధులు లేవు. సకాలంలో జీతాలు, పెన్షన్లకు నిధులు లేవు. స్కూళ్లు, వైద్యశాలలు కునారిల్లుతున్నాయి. పన్నులు మాత్రం దండిగా వసూలు చేస్తున్నారు. దక్షుడు లేని ఇంటికి పదార్థ వే లక్షలు వచ్చినా..అన్న శతకకారుడి పద్యం ఇప్పుడు ఈ రెండు తెలుగు రాష్ట్రాలకు బాగా సరిపోతుంది. కిలో రూపాయికే బియ్యం, పెన్షన్లు, ఉచితబస్సు, ఉచిత విద్యుత, ఉచిత సిలిండర్, ఉచితంగా ఇళ్లు..ఇలా ఇంచుమించుగా ఇలాంటి పథకాలు రెండు తెలుగు రాష్ట్రాల్లో అమలవుతున్నాయి. ఇదే అభివృద్ధిగా చెబుతూ గొప్పగా ప్రచారం చేసుకుంటున్నారు. పెన్షన్లు పంచడానికి ఎపిలో సిఎం చంద్రబాబు హెలికాప్టర్ వేసుకుని తిరుగుతున్నారు. ఇంతదండగ మారి ఖర్చు ఎందుకో బాబు చెప్పాలి. హెలికాప్టర్ ఖర్చులు తడిసి మోపెడు అవుతున్నాయి. ఇక తెలంగాణలో పదేళ్ల కేసిఆర్ పాలన అప్పులకుప్పగా నిలిచింది. వాటిని సరిచేసుకుని అభివృద్ధి చేసుకుంటూ పోవాల్సిన రేవంత్ సర్కార్ కూడా ఉచిత పథకాలను రద్దు చేయలేకపోతున్నది. ఓట్లు పోతాయన్న భయంతో ఈ పథకాలు కొనసాగిస్తున్నారు. కిలో రూపాయికి బియ్యం ఇవ్వడమే పెద్ద దగా అనుకుంటే ..సన్నబియ్యం ఇవ్వడం పెద్ద సంస్కరణగా చెప్పుకుంటున్నారు. ఇక దీనిని దేశవ్యాప్తంగా అమలు చేయాలని ఇటీవల కేంద్రానికి సిఎం రేవంత్ సూచించారు.

ఇలాంటి పథకాలు ప్రజలు సోమరులై, ఇళ్లల్ఓ కూర్చుని పనులకు పోకుండా ఉంటున్నారు. గ్రామాల్లో లేబర్ కావాలన్నా దొరకడం లేదు. వ్యవసాయానికి కూలీలు దొరకడం లేదు. ఇవన్నీ తెలిసిన విషయాలే అయినా ఎవ్వరూ పెద్దగా చర్చించడం లేదు. ఇకపోతే రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్తు లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తున్న సందర్భంగా, ఈ విజన్ పాలసీ లక్ష్యాలు, ప్రణాళికలపై చర్చిస్తున్నారు. నిజానికి మిగులు ఆదాయం లేకుండా, అప్పులను ఎలా తీర్చాలో తెలప కుండా, ఉచిత పథకాల నుంచి గట్టెక్కడం ఎలాగో చెప్పకుండా తెలంగాణను 2037 వరకు 1 ట్రిలియన్ ఎకానమీగా మారుస్తామని ప్రకటించడం దారుణం. అంతేనా అంటే ప్రజలను మభ్య పెట్టడం తప్ప మరోటి కాదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సిఎంలు ఇద్దరూ అప్పులను తీర్చేందుకు ఉపాయాలు కోరడం లేదు. అప్పుల ఊబినుంచి బయటపడే ప్రయత్నం చేయడం లేదు. 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీగా ఎదగాలన్నదే మా తుది లక్ష్యం అని తెలంగాణ ప్రభుత్వం ఘనంగా ప్రకటించుకుంది. ఈ లక్ష్యాలను సాధించేందుకు వీలుగానే మేము తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ పాలసీని రూపొందిస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఈ ప్రణాళికలో ముఖ్యంగా సంక్షేమం, అభివృద్ధి సమానంగా ఉండేలా చూస్తున్నామని, వాటి మధ్య సమతుల్యతను కొనసాగించాలన్నదే తమ ప్రధాన ఉద్దేశమని మంత్రి తెలిపారు. ఈ విజన్ డాక్యుమెంట్ నాలుగు కోట్ల మంది ప్రజల భవిష్యత్తుకు సంబంధించినదని పేర్కొంటు న్నారు. దాని రూపకల్పనలో విస్తృత ప్రజాభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నామని వెల్లడించారు. దాదాపు 4 లక్షల మంది ప్రజల సూచనలు, ముఖ్యంగా యువకుల అభిప్రాయాలు, సూచనలు తీసుకున్నా మని చెప్పారు. అంతేకాకుండా, అన్ని రంగాల్లోని మేధావులు, నిపుణులతో ఇప్పటివరకు దాదాపు 70 సమావేశాలు ఏర్పాటు చేశామని, అందరి అభిప్రాయాలను తీసుకున్న తరువాతే విజన్ డాక్యుమెంట్‌ను తుదిరూపు ఇస్తున్నామని తెలిపారు. మూడు ట్రిలియన్ ఎకానమీని ఎలా సాధ్యం చేయాలి అనే అంశాలపై ఇప్పటికే తమ బృందం విస్తృత కసరత్తు చేసిందని వివరించారు. ఈ విజన్ డాక్యుమెంట్‌ను డిసెంబర్ 8, 9 తేదీల్లో జరగబోయే గ్లోబల్ సమ్మిట్‌లో అధికారికంగా ఆవిష్కరించనున్నట్టు తెలిపారు. పెట్టుబడులతో పాటు, కీలకమైన సలహాలు ఇవ్వడానికి చాలా మంది పారిశ్రామిక వేత్తలు ఈ గ్లోబల్ సమ్మిట్‌కి వస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు తెలియజేశారు. అయితే గ్రోత్ ఎలా ఉన్నా..ప్రస్తుతం ప్రభుత్వాలు నడపడానికే కనాకష్టంగా ఉంది. ఈ క్రమంలో తెలంగాణలొ విలువైన ప్రభుత్వ ఆధీనంలోని భూములను తెగనమ్ము తున్నారు. భవిష్యత్ అవసరాలకు భూములు లేకుండా చేస్తున్నారు.

ఎపిలో పోలవరం ఇంకా పూర్తి కాలేదు. జగన పోతూపోతూ ప్యాలెస్‌లు నిర్మించుకున్నారు. రాజధాని అమరావతికి ఇంకా భూసేకరణ చేస్తున్నారు. లక్ష ఎకరాలు టార్గెట్‌గా బాబు అడుగులు వేస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు పరిష్కరించకుండా విన్యాసాలు చేస్తూ, అధికారం అనుభవిస్తూ ఐదేళ్లు గడపడం పాలకులు అలవాటు చేసుకున్నారు. ఈ ఐదేళ్లలో ఇలాంటి సాధ్యం కాని ప్రయత్నాలు చేయడం,ప్రజలను మభ్య పెట్టడం చూస్తున్నాం. ఉమ్మడి ఎపి విడివడ్డాక తెలంగాణలో కెసిఆర్, ఎపిలో జగన్, చంద్రబాబులు చెప్పుకోదగ్గ ప్రజాభివృద్ధి కార్యక్రమాలు చేసిన దాఖలాలు శూన్యం. అప్పులు తీర్చే సమర్థత లేని నేతలు ఎన్ని చెప్పినా నమ్మడానికి లేదు. వీరు చేస్తారన్న భరోసా రాదు.

## తెలంగాణ రైజింగ్‌తో ఆర్థికాభివృద్ధి సాధ్యమేనా ?

**లక్ష్యాలను అనుకున్నట్లుగా తీసుకెళ్లే సామర్థ్యం ముఖ్యం**




హైదరాబాద్: తెలంగాణలో సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ళు పూర్త ఇచేసుకోబోతోంది. ఈ క్రమంలో 'తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్' రూపొందిస్తోంది. భవిష్యత్‌లో చేయబోయే కార్యక్రమాలు. అభివృద్ధిపై ఇందులో ప్రస్ఫుటంగా ప్రస్తావించ నున్నారు. ఏరకంగా ముందుకు వెళుతున్నదీ వివరించనున్నారు. అయితే ఇది అంత ఆషామాషీ విషయం కాదు. ఇప్పటికే నిధుల కొరత, అప్పుల ఊబిలాంటి సమస్యలు ఉన్నాయి. వీటిని అధిగమించాలి. ఇందుకు ఆర్థిక కట్టుబాట్లు కూడా అవసరం. ఇవన్నీ లేకుండా ఇంత పెద్ద లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లడం అంత సులువు కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా, కేవలం ఉత్సవాలకే పరిమితం కాకుండా, భవిష్యత్ పాలసీ డాక్యుమెంట్‌ను రాష్ట్ర ప్రజలకు అంకితం చేయాలని నిర్ణయించింది. తెలంగాణ భవిష్యత్తు కోసం రూపొందిస్తున్న 'తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్'పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ డాక్యుమెంట్‌కు 'రైజింగ్ 2047'గా నామకరణం చేశారు. గతాన్ని అనుభవంగా తీసుకుని, ఆ అనుభవాల నుండి పాఠాలు నేర్చుకుంటూనే భవిష్యత్‌కు అడుగులు వేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి ఈ మేరకు ప్రకటించారు. పాలసీలలో పెరాల్సిస్ వస్తే రాష్ట్ర భవిష్యత్ తీవ్రంగా నష్టపోతుందని హెచ్చరించారు. ఈ పాలసీ డాక్యుమెంట్ తయారీలో భాగంగా, తాము ఐఎస్‌బీ, నీతి ఆయోగ్ వంటి ప్రముఖ సంస్థల సలహాలు కూడా తీసుకున్నట్లు వెల్లడించారు. విజన్‌లో భాగంగా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు ప్రకటించారు. అందులో భాగంగానే తెలంగాణను మూడు ప్రధాన ఆర్థిక విభాగాలుగా వర్గీకరించారు. తెలంగాణ ఆర్థిక అభివృద్ధి కోసం రాష్ట్రంలోని ప్రాంతాలను మూడు విభాగాలుగా విభజించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతం అంతా కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీగా పరిగణించబోతున్నారు. గతంలో ఔటర్ లోపలి ప్రాంతంలో ఉన్న నాలుగు విభాగాల గందరగోళం తొలగిపోతుందని, కాలుష్య రహిత నగరంగా ఉండాలంటే ఈ ప్రాంతాన్ని 'క్యూర్' చేయాల్సిందేనని వివరించారు. ఔటర్ రింగ్ రోడ్డు బయటి నుండి ఆర్ఆర్ఆర్ వరకు ఉన్న ప్రాంతాన్ని పెరి-అర్బన్ రీజియన్ ఎకానమీగా గుర్తించారు. 360 కి.మీ. పొడవైన ఆర్ఆర్ఆర్‌కు కేంద్రం అంగీకారం తెలిపిందని, ఇది నగరానికి రెండో అర్బన్ రీజియన్‌గా మారుతుందని భావిస్తున్నారు. ఈ ప్రాంతంలో గ్రీన్‌ఫీల్డ్ హైవేలతో పాటు, బుల్లెట్ ట్రైన్ వేయడానికి కేంద్రం నుండి అనుమతి తెచ్చామని, హైదరాబాద్-బెంగుళూరు మధ్య కనెక్టివిటీని పెంచి అభివృద్ధిని సిద్ధం చేస్తున్నామని సిఎం రేవంత్ ప్రకటించారు. ఆర్ఆర్ఆర్ బయటి నుండి తెలంగాణ సరిహద్దు వరకు ఉన్న ప్రాంతాన్ని రూరల్ అగ్రికల్చరల్ రీజియన్ ఎకానమీగా గుర్తించారు. ఆదాయం పెంచాలి? పేదలకు పంచాలి అనేది తమ ప్రభుత్వ విధానమని ఈ సందర్భంగా సీఎం స్పష్టం చేశారు. ఫుడ్ సమస్య లేకపోయినా, పోషకాహార సమస్య ఉందని, దాన్ని ఎలా పరిష్కారం చేయాలనే దానిపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థ గ్రామాలకు చేరినప్పటికీ, ఇప్పుడు నాణ్యమైన విద్య, సాంకేతిక విద్య అందించడంపై దృష్టి పెట్టామని, విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. తెలంగాణను 'నాలెడ్జ్ హబ్'గా మారిస్తే, పెట్టుబడులు, కంపెనీలు క్యూ కడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతేకాకుండా, ఎయిర్‌పోర్టుల విస్తరణలో భాగంగా వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెం, రామగుండంలో కొత్త ఎయిర్‌పోర్టులు తెస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఇవన్నీ సకారాం చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నదే తెలంగాణ రైజింగ్ లక్ష్యంగా చెబుతున్నారు. అయితే ఇది ఎంతవరకు సాకారం అవుతుందన్నది ప్రభుత్వ చిత్తశుద్ధిని పట్టి ఉంటుంది.

## క్రీడాకారులకు స్పీకర్ అభినందనలు

**ఇటీవల వివిధ క్రీడల్లో గెలిచిన వారికి ప్రశంసలు**

న్యూఢిల్లీ: పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభం కాగా, సమావేశాల్లో రాజ్యసభకు డిప్యూటీ ఛైర్మన్‌గా ఉపరాష్ట్రపతి సి.పి రాధాకృష్ణన్ వ్యవహరించనున్నారు. ఈ సమావేశాల్లో ప్రపంచ కప్పులు సాధించిన మహిళల కబడ్డీ జట్టు, క్రికెట్, అంధుల క్రికెట్ జట్టుకి లోక్‌సభ అభినందనలు తెలిపింది. దేశం తరపున ఆడి గెలిచినందుకు చాలా గర్వంగా ఉందని తెలియజేస్తూ.. ఈ జట్టులకు సభ పక్షాన లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా అభినందనలు తెలిపారు. ఈ సమావేశాల్లో ఢిల్లీ ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడుపై, దేశ అంతర్గత భద్రతపై చర్చించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. అయితే ప్రశ్నోత్తరాల సమయం అజెండా చర్చించడానికి ఈ అంశం లేదని స్పీకర్ తిరస్కరించారు. వాయిదా తీర్మానానికి వ్యతిరేకంగా నిరసిస్తూ ప్రతిపక్ష ఎంపీలు సభలో ఆందోళనకు దిగారు. దీంతో సభ ప్రారంభమైన కొద్దిసేపటికే స్పీకర్ ఓం బిర్లా సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. కాగా, పార్లమెంటు సమావేశాలనుద్దేశించి ప్రధాని మోడీ మాట్లాడుతూ.. 'తొలిసారి పార్లమెంటు సభ్యులైన యువ పార్లమెంటుసభ్యులు చాలా విచారంగా ఉన్నారు. వారి నియోజకవర్గాలను పీడిస్తున్న సమస్యలను వ్యక్తీకరించే అవకాశం వారికి లభించడం లేదు. అన్ని పార్టీలు ఈ యువ, తొలిసారి పార్లమెంటు సభ్యులుగా ఎన్నికైన వారికి అవకాశాలు కల్పించాలి. వారి అనుభవం దేశానికి ప్రయోజనకరంగా ఉంటుంది. పార్లమెంటేరియన్లు ఈ అంశాలను తీవ్రంగా పరిగణించాలి నేను కోరుతున్నాను. నాటకం చేయడానికి వారికి చాలా వేదికలు ఉన్నాయి. అలా చేయాలనుకునేవారు కొనసాగించవచ్చు. కానీ ఇది నాటకం కాదు. అభిప్రాయాలను పంచుకోవడానికి ఒక వేదిక. మీరు నినాదాలు చేయాలంటే దేశం మొత్తం చేయెుచ్చు. కానీ పార్లమెంటులో మీ దృష్టి నినాదాలపై కాదు.. విధానాలపై ఉండాలి అని అన్నారు. అలాగే రాజకీయాల్లో ప్రతికూలత ఉపయోగకరంగా ఉండవచ్చు. కానీ చివరికి దేశ నిర్మాణం కోసం కొంత సానుకూల ఆలోచన ఉండాలి. ప్రతికూలతను పరిమితిలో ఉంచుకొని, దేశ నిర్మాణంపై దృష్టి పెట్టాలని పార్లమెంటు సభ్యులను మోడీ అభ్యర్థించారు.

## శ్రీరంగనాధుడికి టిటిడి పట్టువస్త్రాలు సమర్పణ

తిరుమల: తమిళనాడు శ్రీరంగంలోని శ్రీ రంగనాథ స్వామివారికి సోమవారం టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న టిటిడి ఛైర్మన్‌కు శ్రీరంగం ఆలయ జాయింట్ కమిషనర్ పి.శివరామన్, ప్రధానార్చకులు సుందరభట్టర్ సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఛైర్మన్ పట్టువస్త్రాలను తలపై పెట్టుకుని ఊరేగింపుగా వెళ్లి స్వామివారికి సమర్పించారు. దర్శనానంతరం ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను ఛైర్మన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు నరేష్ కుమార్, పలువురు అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## దోపిడీకి పాల్పడుతున్న నిషేధిత సంస్థ సభ్యులు

**ముగ్గురుని అరెస్ట్ చేసిన భద్రతా బలగాలు**

ఇంఫాల్:దోపిడీలకు పాల్పడుతున్న వివిధ నిషేధ సంస్థలకు చెందిన ముగ్గురు సభ్యులు సహా ఏడుగురిని భద్రతా దళాలు అరెస్టు చేసినట్లు పోలీసులు సోమవారం తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం కామ్జోంగ్ జిల్లాలోని ÷కో అవుట్‌పోస్ట్‌లో నిర్వహించిన సాధారణ తనిఖీల్లో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. వారి నుండి లెక్కచూపని రూ.57లక్షల నగదును స్వాధీనం చేసుకున్నామని అన్నారు.
ఈ నలుగురు ఉగ్రవాద గ్రూపులతో సంబంధాలు కలిగి ఉన్నారని అనుమానిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఓటమిని కూడా అంగీకరించలేని విపక్షం

### సమస్యలపై చర్చకు ఎప్పుడూ సిద్ధమే సభా సమయాల్లో డ్రామాలు వద్దు.... విపక్షాలకు ప్రధాని మోడీ చురకలు



న్యూఢిల్లీ: బీహార్ పరాజయాన్ని కూడా ఒప్పుకునే మనసు విపక్షానికి లేదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దుయ్యబట్టారు. ఓటమి బాధ నుంచి బయటకు రావాలంటూ ప్రతిపక్ష కూటమిలోని భాగస్వామ్య పార్టీలకు ఆయన సూచించారు. ఈ మేరకు ప్రతిపక్ష ఇండియా కూటమిపై నరేంద్ర మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ర్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమైన సందర్భంగా సోమవారం పార్లమెంట్ ఆవరణలో ప్రధాని మోడీ మాట్లాడారు. ఈ సమావేశాల్లో అన్ని అంశాలపై సానుకూల చర్చలు జరుగుతాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. 'సమావేశాలు సజావుగా ముందుకు సాగేందుకు ప్రతిపక్షాలు సహకరించాలి. సభా సమయాల్లో డ్రామాలు వద్దు. చట్టసభల్లో సమయానుకూలంగా చర్చలు తప్పనిసరి.
దేశ ప్రగతి కోసం పార్లమెంటులో మంచి చర్చలు కొనసాగాలి. వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకెళు న్నాం. పరాజయం కూడా ఒప్పుకునే మనసు విపక్షానికి లేదు. మేము మాత్రం విపక్షాలను కలుపుకొని ముందుకెళ్తాం. దేశాభివృద్ధి కోసం విపక్షాలు కూడా మాతో కలిసి రావాలి. అన్ని అంశాలపై సానుకూల చర్చలు జరుగుతాయని ఆశిస్తున్నాను. దేశ ప్రగతి కోసం సలహాలు, సూచనలు ఇవ్వాలి. కొత్త ఎంపీలకు స్ఫూర్తి కలిగించేలా మన ప్రవర్తన ఉండాలి' అని ప్రధాని పేర్కొన్నారు.బిహార్ ఓటమి నుంచి ఇంకా బయటకు రాలేదంటూ ప్రతిపక్షాలకు ప్రధాని నరేంద్ర మోదీ చురకలంటించారు. ఓటమి బాధ నుంచి బయటకు రావాలంటూ ఇండి కూటమిలోని భాగస్వామ్య పక్షాలకు ఆయన సూచించారు. మీ బాధ్యతను మీరు నిర్వర్తించండంటూ ఆయా పార్టీలకు ప్రధాని హితవు పలికారు. పార్లమెంటులో బలమైన అంశాలతోపాటు ప్రశ్నలు లేవనెత్తండంటూ వారికి కీలక సూచన చేశారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం అంటే ఈ రోజు నుంచి ప్రారంభమయ్యాయి. తమ ప్రధాన లక్ష్యం దేశాభివృద్ధి మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య దేశంలో అందరి అభిప్రాయాలు తెలుసుకోవాలన్నారు. చట్టసభల్లో సమయానుకూలంగా చర్చలు తప్పనిసరి అని వివరించారు. అన్ని అంశాలపై సానుకూల చర్చలు జరుగుతాయని తాను ఆశిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు.ఈ పార్లమెంట్ సమావేశాల్లో అన్ని అంశాలపై చర్చలు సానుకూలంగా జరుగుతాయని ఆశిస్తున్నాను. దేశ ప్రగతి కోసం మంచి సూచనలు, సలహాలు ఇవ్వాలని చట్టసభ సభ్యులను విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రజాస్వామ్య దేశంలో అందరి అభిప్రాయాలు తెలుసుకోవాలి. కొత్త ఎంపీలకు స్ఫూర్తి కలిగించేలా మన ప్రవర్తన ఉండాలి. నినాదాలు చేస్తూ సభా కార్యక్రమాలకు అడ్డుతగలవద్దని కోరుతున్నాను. విపక్షాలు ఓటమి నిరాశను అధిగమించాలి. అవి తమ బాధ్యతను నిర్వర్తించాలి. బలమైన అంశాలను లేవనెత్తాలి అని మోదీ సూచించారు. గత పదేళ్లుగా ప్రతిపక్షాలు ఆడుతున్న ఆట దేశ ప్రజలకు ఇక ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. వారు తమ వ్యూహాన్ని మార్చుకోవాలి. వారికి కొన్ని టిప్స్ ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్నాను అని ప్రధాని విపక్షాలకు చురకలంటించారు. జీఎస్టీ సంస్కరణల తర్వాత ప్రజలు సంతోషంగా ఉన్నారని మోదీ ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వ ప్రధాన లక్ష్యం దేశాభివృద్ధి మాత్రమేనని వెల్లడించారు. వికసిత్ భారత్ లక్ష్యం సాధించేందుకు ప్రయత్నిస్తున్నామని, ఈసారి పార్లమెంట్ సెషన్ కూడా దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు బాటలు పరుస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. సోమవారం ఉదయం 11 గంటలకు ఈ సమావేశాలు ప్రారంభంకాగా, ఇవి ఈనెల 19వ తేదీ వరకు కొనసాగుతాయి. సెలవు రోజులు మినహా మొత్తం 15 రోజులపాటు ఈ శీతాకాల సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులు ఆమోదం పొందనున్నాయి.
ఈ సమావేశాలు సజావుగా సాగేందుకు సహకరించాలని విపక్షాలను కేంద్రం కోరింది. ఆదివారం రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అధ్యక్షతన న్యూఢిల్లీలో అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ భేటీ అనంతరం పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. పార్లమెంట్ సజావుగా సాగేందుకు సహకరించాలని, ఆటంకాలు సృష్టించ వద్దని విపక్షాలను కోరామన్నారు. దాదాపు గంటన్నర పాటు ఈ అఖిలపక్ష భేటీ జరిగింది. ఈ భేటీలో విపక్షాల డిమాండ్లు విన్నారేగానీ ఏమాత్రం స్పందించలేదని కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఉపనేత గౌరవ్ గొగోయ్ మండిపడ్డారు. అఖిల పక్ష సమావేశానికి కేంద్ర మంత్రులు కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, అర్జున్‌రామ్ మేఘువాల్, ఎల్.మురుగన్, అనుప్రియ పటేల్‌తోపాటు జైరామ్ రమేశ్ (కాంగ్రెస్), లావు శ్రీకృష్ణ దేవరాయలు (టీడీపీ), మిథున్‌రెడ్డి (వైసీపీ), సురేశ్‌రెడ్డి (బీఆర్ఎస్), బాలశౌరి (జనసేన) సహా 36 పార్టీల నుంచి దాదాపు 50మంది నేతలు పాల్గొన్నారు. కృష్ణా జలాల వినియోగం, కేటాయింపులపై పార్లమెంట్‌లో చర్చించాలని టీడీపీపీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు డిమాండ్ చేశారు. తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల అంశాన్ని పరిష్కరించాలని కేంద్రాన్ని కోరినట్లు బీఆర్ఎస్ ఎంపీ కేఆర్ సురేశ్‌రెడ్ తెలిపారు.

# విపక్షాల ఆందోళన..వాయిదాల పర్వం

**మొదలైన తొలిరోజు పార్లమెంట్ సమావేశం**

న్యూఢిల్లీ: లోక్‌సభ సమావేశాలు వాయిదాల పర్వంతో మొదలయ్యాయి. శీతాకాల సమావేశాల తొలిరోజే వాయిదా పడింది. సోమవారం ఉదయం 12.00 గంటలకు మళ్లీ ప్రారంభమైన సభలో విపక్ష సభ్యులు.. తమ పట్టు వీడలేదు. సర్, ఢిల్లీ బాంబు పేలుళ్లు, ఢిల్లీలో కాలుష్యం తదితర అంశాలపై చర్చ జరగాల్సిందేనంటూ వారంతా పట్టు పట్టారు. దీంతో మధ్యాహ్నం 2.00 గంటల వరకు సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. ఉదయం 11.00 గంటలకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలు ప్రారంభం కావడంతో.. రాజ్యసభలో ప్రధాని మోదీ ప్రసగించారు. లోక్‌సభలో ప్రశ్నోత్తరాలు జరుగుతుందంటూ స్పీకర్ ప్రకటించారు. కానీ ముందుగా తాము ప్రతిపాదించిన సమస్యలపై చర్చ జరగాలంటూ విపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. అన్ని అంశాలపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నమని స్పీకర్ ఓం బిర్లా విపక్షాలకు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ప్రశ్నోత్తరాలకు సహకరించాలంటూ విపక్షాలకు ఆయన స్పష్టం చేశారు. కానీ విపక్ష సభ్యులు మాత్రం ముందుగా తాము ప్రతిపాదించిన అంశాలపై చర్చ జరగాలని డిమాండ్ చేశారు. దీంతో విపక్ష ఎంపీల తీరుతో స్పీకర్ ఓం బిర్లా తీవ్ర అసహనం చెందారు. ఈ సభను మధ్యాహ్నం 12.00 గంటకు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సమయంలో సైతం విపక్ష ఎంపీ తీరు అదే విధంగా ఉండడంతో.. తిరిగి సభను మధ్యాహ్నం 2.00 గంటలకు మరోసారి స్పీకర్ వాయిదా వేశారు. మరోవైపు బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి బాధ నుంచి ప్రతిపక్షాలు బయటకు రాలేదంటూ ప్రధాని మోదీ చేసి వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ స్పందించారు. పార్లమెంట్‌లో ప్రజాసమస్యలు లేవనెత్తడం డ్రామా కాదని ఆమె పేర్కొన్నారు. విమర్శకుల నోరు మూయిస్తున్నారంటూ కేంద్రంపై ప్రియాంకాగాంధీ మండిపడ్డారు.

ఉత్తేజిత దినపత్రిక



# ఆ సేవింగ్స్ స్కీమ్ వడ్డీ పెంచిన కేంద్రం..




మధ్యతరగతి ప్రజలకు కేంద్ర ప్రభుత్వం నూతన సంవత్సరం వేళ గుడ్‌న్యూస్ చెప్పింది. చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో ఒకటైన మూడేళ్ల టైమ్ డిపాజిట్ వడ్డీ రేట్లను పెంచింది. పోస్టాఫీసు ద్వారా అందుబాటులో ఉన్న ఈ స్కీమ్‌లో రూ.1 లక్ష డిపాజిట్ చేస్తే ఎంతొస్తుంది? తెలుసుకుందాం.
నూతన ఏడాదిలోకి అడుగుపెట్టబోయే ముందు సామాన్యులు, మధ్య తరగతి ప్రజలు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. ఆర్థిక భద్రత కల్పించేందుకు తీసుకొచ్చిన చిన్న మొత్తాల పొదుపు పథకాల్లోని రెండింటి వడ్డీ రేట్లను పెంచింది. అందులో ఒకటి సుకన్య సమృద్ధి యోజన కాగా.. మరొకటి పోస్టాఫీసు మూడేళ్ల టైమ్ డిపాజిట్ స్కీమ్. ఈ స్కీమ్స్ వడ్డీ రేట్లను జనవరి- మార్చి త్రైమాసికానికి గానూ 10- 20 బేసిస్ పాయింట్ల మేర పెంచుతున్నట్లు శుక్రవారమే కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటన చేసింది. ఇప్పుడు మనం పోస్టాఫీసు మూడేళ్ల టైమ్ డిపాజిట్ గురించి తెలుసుకుందాం. ఈ ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకంలో ప్రస్తుతం వస్తున్న వడ్డీ రేటు 7 శాతంగా ఉండగా.. దానిని 10 బేసిస్ పాయింట్లు పెంచుతూ 7.10 శాతానికి చేర్చింది. దీంతో ఈ పథకంలో ఇన్వెస్ట్ చేసే వారికి అదనపు లబ్ధి కలగనుంది. మూడేళ్ల ఎఫ్‌డీ స్కీమ్‌లో ఇన్వెస్ట్ చేయాలనుకునే వారికి ఇదే మంచి అవకాశంగా చెప్పవచ్చు. చాలా బ్యాంకులకన్నా ఈ స్కీమ్ ద్వారా అధిక వడ్డీ రేట్లు కల్పిస్తోంది కేంద్రం. సాధారణ పౌరులకు ఇకపై గరిష్ఠంగా 7.1 వడ్డీ అందుతుంది. టైమ్ డిపాజిట్ స్కీమ్‌లో కనీసం రూ.1000తో ఖాతా తీసుకోవచ్చు. ఆపైన రూ.100 మల్టిపుల్‌తో ఎంతైనా ఇన్వెస్ట్ చేసేందుకు వీలుంటుంది. ఈ స్కీమ్ వడ్డీ రేట్లను త్రైమాసి కంగా లెక్కించి వార్షికంగా ఖాతాలో జమ చేస్తుంది కేంద్రం. ఈ స్కీమ్ గడువు ముగిసిన తర్వాత మరో మూడేళ్ల వరకు పొడిగించుకో వచ్చు. అయితే, మెచ్యూరిటీ నుంచి 18 నెలల్లోపు పొడిగించుకునేందుకు అవకాశం ఉంటుంది. అయితే, ఇందులో ప్రీమెచ్యూర్ చేసేందుకు ఏడాది వరకు ఆగాల్సి ఉంటుంది. అంటే అత్యవసరంగా డబ్బులు అవసరమైనప్పటికీ ఏడాది తర్వాత ముందస్తు విత్ డ్రా చేసుకోవచ్చు. అయితే, వడ్డీ రేటు తగ్గిపోతుందని గుర్తుంచుకోవాలి.
రూ.1 లక్ష డిపాజిట్ చేస్తే ఎంతొస్తుంది?
పోస్టాఫీసులో అందుబాటులో ఉన్న మూడేళ్ల టైమ్ డిపాజిట్‌లో రూ.1 లక్ష ఇన్వెస్ట్ చేసినట్లయితే వారికి 7.1 శాతం వడ్డీ లభిస్తుంది. ఆన్‌లైన్ లో లభించే ఫిక్స్‌డ్ డిపాజిట్ కాలిక్యులేటర్ ప్రకారం చూసుకుంటే.. మూడేళ్ల తర్వాత వడ్డీ రూపంలో రూ.23 వేలకు పైగా లభిస్తాయి. అంటే మూడేళ్ల మెచ్యూరిటీ తర్వాత మొత్తంగా చేతికి రూ. 1,23,500 వరకు వస్తాయి. అదే రూ. 5 లక్షలు డిపాజిట్ చేసినట్లయితే, మెచ్యూరిటీ తర్వాత వడ్డీ రూపంలోనే రూ.1,17,500 పైగా లభిస్తాయి. మొత్తంగా రూ.6,17,500 వరకు లభిస్తాయి.

# ఏడాదిలో 307 శాతం లాభం..




తమ ఇన్వెస్టర్లకు ఒక్క ఏడాదిలోనే ఏకంగా 307 శాతం లాభాలు అందించింది ఓ స్మాల్ క్యాప్ కంపెనీ స్టాక్. ఇప్పుడు 1:10 రేషియోలో స్టాక్ స్ప్లిట్ ప్రకటించింది. అంటే ఒక షేరు ఉంటే 10 షేర్లుగా మారతాయి. ఈ కంపెనీ స్టాక్స్ గురించి ఇప్పుడే తెలుసుకోండి. స్మాల్ క్యాప్ కేటగిరీకి చెందిన ఫ్రాంక్లిన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కంపెనీ తమ ఇన్వెస్టర్లకు మంచి లాభాలు అందించింది. ఇప్పుడు స్టాక్ స్ప్లిట్ ప్రకటించింది. 1:10 నిష్పత్తిలో ఒక్కో స్టాక్‌ను 10 షేర్లుగా విభజించనుంది. ఇందుకు రికార్డు తేదీని జనవరి 11, 2024 గా నిర్ణయించింది. రికార్డు తేదీ నాటికి తమ డీమ్యాట్ ఖాతాలో ఫ్రాంక్లిన్ ఇండస్ట్రీస్ కంపెనీకి చెందిన షేర్లు కలిగి ఉన్న వారికి ఈ స్టాక్ స్ప్లిట్ వర్తిస్తుంది. అంటే ఒక షేరు ఉంటే 10 షేర్లుగా మారనున్నాయి. మరోవైపు.. ఫ్రాంక్లిన్ షేరు గత 5 రోజుల్లో సుమారు 4 శాతం మేర లభపడింది. శుక్రవారం నాటి ట్రేడింగ్‌లో కాస్త ఒడుదొడుకులైకు లోనై రూ. 43. 50 వద్ద స్థిరపడింది. ఈ మేరకు స్టాక్ స్ప్లిట్ గురించి డిసెంబర్ 28, 2023 నాటి కంపెనీ బీఎస్ఈ ఫైలింగ్ లో పేర్కొంది ఫ్రాంక్లిన్ ఇండస్ట్రీస్ కంపెనీ. సెబీ - లిస్టింగ్ ఆబ్లిగేషన్, డిస్‌క్లోజర్ అవసరాలు రెగ్యులేషన్ 42, 2015 నిబంధన ప్రకారం రూ. 10 ముఖ విలువ కలిగిన ఒక్కో ఈక్విటీ షేరును రూ. 1 ఫేస్ వాల్యూ గల 10 షేర్లుగా విభజించనున్నట్లు తెలిపింది. అందుక జనవరి 11, 2024 ని రికార్డు తేదీగా నిర్ణయించినట్లు రెగ్యులేటరీ ఫైలింగ్‌లో ఫ్రాంక్లిక్ పేర్కొంది. ఫ్రాంక్లిన్ ఇండస్ట్రీస్ షేరు 52 వారాల గరిష్ఠ ధర రూ. 47. 35గా ఉంది. అలాగే 52 వారాల కనిష్ఠ ధర రూ. 8.87గా ఉంది. కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 15. 74 కోట్లు. ఫ్రాంక్లిన్ ఇండస్ట్రీస్ షేర్లు గత 6 నెలల్లో 241 శాతం లాభపడ్డాయి. ఈ సంవత్సరం 307 శాతం పెరిగాయి. గత సంవత్సరంలో 326 శాతం రాబడిని అందించాయి. గత మూడు సంవత్సరాలలో చూసుకుంటే షేర్లు 220 శాతం పెరిగాయి. ఏడాది క్రితం ఈ కంపెనీలో రూ. 1 లక్ష పెట్టి షేర్లు కొనుగోలు చేసినట్లయితే ఇప్పుటు వాటి విలువ రూ. 4.07 లక్షల వరకు వ్వంటుంది. అలాగే మూడేళ్ల క్రితం ఇన్వెస్ట చేసిన వారికి రూ. 3. 20 లక్షలు అవుతుంది. ఫ్రాంక్లిన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ గతంలో మురాద్ ప్రాపర్టీస్ అండ్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ గా ఉండేది. ఫిబ్రవరి 08, 1983 న ఈ కంపెనీ ప్రారంభమైంది. కంపెనీ ప్రస్తుతం వ్యవసాయ వస్తువుల హోల్‌సేల్ ట్రేడింగ్, ఆభరణాల హోల్‌సేల్ ట్రేడింగ్ నిర్వహిస్తోంది.

# పీపీఎఫ్ ఇన్వెస్టర్లకు మళ్లీ నిరాశే..




చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో ఒకటైన పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ లో పెట్టుబడి పెట్టిన వారికి మరోసారి నిరాశే మిగిలింది. ఈసారైన వడ్డీ రేట్లు పెంచుతారని భావించిన వారికి కేంద్రం మొండి చేయి చూపించింది. వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగిస్తున్నట్లు తెలిపింది.
ఈ పరిస్థితుల్లో గరిష్ఠ రాబడి ఎలా పొందాలి?
చిన్న మొత్తాల పొదుపు పథకాలకు సంబంధించి ఈ ఆర్థిక ఏడాది 2023-24 చివరి త్రైమాసికా నికి గానూ వడ్డీ రేట్లను ప్రకటించింది కేంద్ర ప్రభుత్వం. జనవరి- మార్చి త్రైమాసికంలో సుకన్య సమృద్ధి యోజన సహా పోస్టాఫీసు మూడేళ్ల టైమ్ డిపాజిట్ వడ్డీ రేట్లను మాత్రమే పెంచింది. మిగిలిన వాటి వడ్డీ రేట్లను యథా తథంగా కొనసాగిస్తోంది. అయితే, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్) వడ్డీ రేట్లను మాత్రమం 7.1 వద్దే ఉంచేసి ఇన్వెస్టర్లకు మరోసారి మొండి చేయి చూపించింది. గత కొన్ని త్రైమాసికాలుగా ఇదే వడ్డీ రేట్లను కొనసా గిస్తుండడం గమనార్హం. వచ్చే ఏడాదిలో సార్వత్రిక ఎన్నికలు ఉన్న క్రమంలో పీపీఎఫ్ వడ్డీ రేట్లను పెంచుతారని ఇన్వెస్టర్లు ఆశగా ఉన్నారు. కానీ, మరోసారి వారికి నిరాశే కలిగిస్తూ కేంద్రం వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగిస్తున్నట్లు పేర్కొంది. ప్రస్తుతం పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ స్కీమ్‌లో ఇన్వెస్ట్ చేస్తున్నవారు ఇదే వడ్డీ రేటుతో ఏవిధంగా తమ రాబడిని పెంచుకోవచ్చు అనేది తెలుసుకుందాం. ట్యాక్స్, ఇన్వెస్ట్‌మెంట్ నిపుణుల ప్రకారం.. పీపీఎఫ్‌లో ఒకేసారి ఇన్వెస్ట్ చేయడంతో పాటు ఇన్‌స్టాల్మెంట్స్‌లోనూ ఇన్వెస్ట్ చేయవచ్చు. అయితే, ఈ స్కీమ్‌లో గరిష్ఠ ఇన్‌స్టాల్మెంట్స్ 12 మాత్రమేనని గుర్తుంచుకోవాలి. పెట్టుబడి పెట్టాలనుకునే వారు నెలలో ఒకటో తేదీ నుంచి నాలుగో తేదీలోపు ఇన్వెస్ట్ చేయాలను సూచిస్తున్నారు. దీంతో వడ్డీ లెక్కించడంలో మీ పెట్టుబడి మొత్తం లెక్కలోకి వస్తుంది. పీపీఎఫ్ వడ్డీ రేటు కాలిక్యులేషన్..
పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ వడ్డీ రేట్లు నెలలో 5వ తేదీ నుంచి చివరి తేదీ వరకు ఉన్న కనీస బ్యాలెన్స్‌ను లెక్కలోకి తీసుకుంటారు. దీని ప్రకారం పీపీఎఫ్ ఖాతాదారు 4వ తేదీలోపు ఇన్వెస్ట్ చేసినట్లయితే ఆ నగదుపైనా వడ్డీ వస్తుంది. ఉదాహరణకు ఒక ఇన్వెస్టర్ ఏప్రిల్ 4వ తేదీన ఇన్వెస్ట్ చేసినట్లియితే, అతనికి ఆ ఏప్రిల్ వడ్డీ వస్తుంది. అదే 5వ తేదీ తర్వాత చేసినట్లయితే మినిమమ్ బ్యాలెన్స్ తక్కువగా ఉండి వడ్డీ తగ్గిపోతుంది. ఈ స్కీమ్ ద్వారా ఇన్వెస్టర్లకు ఆదాయపు పన్ను సేవింగ్స్ పెట్టుబడిగా చూడవచ్చు. ఎవరైతే ఇందులో ఇన్‌స్టాల్మెంట్స్ లో ఇన్వెస్ట్ చేస్తారో వారు నెలలో 1వ తేదీ నుంచి 4వ తేదీ మధ్యలోనే ఇన్వెస్ట్ చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. పీపీఎఫ్ అకౌంట్ ప్రభుత్వ బ్యాంకులతో పాటు ప్రైవేట్ బ్యాంకుల్లోనూ తీసుకోవచ్చు. ఈ స్కీమ్ మెచ్యూరిటీ పీరియడ్ 15 ఏళ్లుగా ఉంటుంది. కనీసం రూ.100 పెట్టి పీపీఎఫ్ ఖాతా తీసుకునేందుకు వీలుంటుంది. అయితే, ఒక ఆర్థిక ఏడాదిలో కనీసం రూ.500 ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది. అలా అయితేనే మీ పీపీఎఫ్ అకౌంట్ యాక్టివ్ మోడ్‌లో ఉంటుంది. ఇన్‌కమ్ ట్యాక్స్ చట్టంలోని 80సీ ప్రకారం ఒక వ్యక్తి పీపీఎఫ్ ఖాతాలో ఇన్వెస్ట్ చేయడం ద్వారా రూ.1.50 లక్షల వరకు పన్ను ప్రయోజనాలు పొందవచ్చు

# తగ్గిన బంగారం ధర.. వెండి డౌన్..

పసిడి ప్రియులకు శుభవార్త. బంగారం కొనుగోలు చేయాలనుకుని ధరల పెరుగుదలతో వెనకడుగు వేస్తున్న వారికి ఇదే మంచ ఛాన్స్. 10 రోజుల తర్వాత బంగారం ధరలు దిగివచ్చాయి. రికార్డు గరిష్ఠాలకు చేరిన గోల్డ్ రేట్లు ఇవాళ తగ్గాయి. అంతర్జాతీయ మార్కెట్ల గోల్డ్ రేట్లు కాస్త తగ్గడంతో దేశీయంగానూ పడిపోయాయి. నూతన ఏడాదిలోకి అడుగుపెట్టబోయే ముందు బంగారం ధరలు కాస్త శాంతించడం ఊరట కలిగించే విషయమనే చెప్పాలి. గత పది రోజులుగా ధరలు పెరుగుతూ వచ్చిన క్రమంలో పసిడి కొనుగోలుదారులు వెనకడుగు వేశారు. అయితే, అలాంటి వారికి ఇదే మంచి ఛాన్స్. ధరలు మళ్లీ పెరగక ముందే కొనుగోలు చేయడం మంచిది. మరోవైపు.. వెండి రేట్లు సైతం ఇవాళ భారీగానే దిగివచ్చాయి. కిలో వెండి రేటు ఇవాళ రూ.1300 మేర పడిపోయింది. అంతకు ముందు వారంలో చూస్తే ఒక రోజు దిగితే ఒకరోజు పెరుగుతూ రికార్డు స్థాయిలో ట్రేడింగ్ జరిగింది. ఇవాళ ఒక్కసారిగా దిగిరావడంతో వెండి ప్రియులకు సైతం ఊరట లభించినట్లయింది.
అంతర్జాతీయ మార్కెట్లో ఇవాళ గోల్డ్ రేట్లు కాస్త శాంతించాయి. క్రితం రేటుతో పోలిస్తే ఇవాళ 4 డాలర్ల వరకు దిగివచ్చాయి. ప్రస్తుతం స్పాట్ గోల్డ్ రేటు ఔన్సుకు 2063 డాలర్ల వద్ద ట్రేడింగ్ అవుతోంది. ఇక స్పాట్ సిల్వర్ రేటు ఔన్సుకు 23.81 డాలర్ల వద్ద ఉంది. మరోవైపు.. భారత కరెన్సీ రూపాయి మారకం విలువ రూ. 83. 268 వద్ద కొనసాగుతోంది.
హైదరాబాద్‌లో ధర... హైదరాబాద్ బులియన్ మార్కెట్ల బంగారం ధరలు 10 రోజుల తర్వాత దిగివచ్చాయి. డిసెంబర్ 20 తర్వాత వరుసగా పెరుగుతూ వచ్చిన గోల్డ్ రేట్లు ఇవాళ తగ్గి కాస్త ఉపశమనం కల్పించాయి. ఇవాళ 22 క్యారెట్ల గోల్డ్ రేటు 10 గ్రాములకు రూ. 350 తగ్గి రూ. 58 వేల 550కి దిగివచ్చాయి. ఇక 24 క్యారెట్ల బంగారం రేటు తులానికి రూ.380 మేర తగ్గి రూ. 63 వేల 870 వద్దకు చేరింది. మరోవైపు ఢిల్లీ మార్కెట్లో 22 క్యారెట్ల బంగారం రేటు తులానికి రూ. 350 తగ్గి రూ. 58 వేల 700 వద్దకి దిగివచ్చింది. ఇక 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 430 మేర తగ్గి రూ. 63 వేల 970 స్థాయికి పడిపోయింది
రూ.1300 తగ్గిన వెండి రేటు... బంగారం దారిలోనే నడుస్తూ వెండి రేటు సైతం ఇవాళ భారీగానే దిగివచ్చింది. కిలో వెండి రేటు హైదరాబాద్ బులియన్ మార్కెట్లో ఇవాళ రూ.1300 మేర పడిపోయి రూ. 79 వేల 700 వద్దకు దిగివచ్చింది. ఇక దేశ రాజధాని ఢిల్లీ మార్కెట్లో ఇవాళ కిలో వెండి రేటు రూ. 1200 మేర పడిపోయింది. ప్రస్తుతం రూ. 78 వేల 300 వద్ద ట్రేడింగ్ అవుతోంది.

# ఫ్లైఓవర్ కింద చిక్కుకున్న విమానం..

సాధారణంగా విమానాలు ఎక్కడ ఉంటాయి. అయితే గాల్లో ఎగురుతాయ్ లేకపోతే ఎయిర్‌పోర్ట్ రన్‌వేపై ఉంటాయి. అందులో ఏముంది అనుకుంటున్నారా. ఈ విమానం మాత్రం రోడ్డుపైకి వచ్చింది. అయితే ఆ విమానం ఫ్లై ఓవర్ కింద చిక్కుకుపోయింది. దీంతో ఆ రోడ్డుపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. విమానం రోడ్డుపైకి ఎలా వచ్చింది. అది ఆ ఫ్లై ఓవర్ కింద ఎలా ఇరుక్కుపోయింది. అసలు ఈ ఘటన ఎక్కడ జరిగింది.
బిహార్‌లో శుక్రవారం ఒక చిత్రమైన ఘటన జరిగింది. మోతీహరి పట్టణంలో ఉన్న ఓ ఫ్లై ఓవర్ కింద విమానం ఇరుక్కుపోయింది. దీంతో అది ముందుకు వెళ్లలేక వెనక్కి రాలేక అక్కడే చిక్కుకుపోయింది. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో మోతీహరి ప్రజలు సరికొత్త అనుభూతిని ఎదుర్కొన్నారు. అయితే ఆ విమానం గాల్లో ఎగిరే విమానం కాదు. సర్వీస్ అయిపోయి మూలకు పడేసిన విమానం. దాన్ని ఒకచోటు నుంచి మరోచోటుకు తరలిస్తుండగా.. ఈ ఘటన చోటు చేసుకుంది. ట్రక్కు మీద ఆ విమానాన్ని తీసుకెళ్తుండగా.. ఆ ట్రక్కు డ్రైవర్ చేసిన పొరపాటు వల్ల బ్రిడ్జి కింద ఆ విమానం చిక్కుకుపోయింది. దీంతో అక్కడ ట్రాఫిక్‌లో చిక్కుకుపోయిన వారు తమ సెల్‌ఫోన్లలో వీడియోలు తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో వైరల్‌గా మారింది.
ఎయిరిండియాకు చెందిన ఓ పాత విమానం సర్వీస్ పూర్తయింది. కాలపరిమితి ముగిసిపోవ డంతో పాడైపోయింది. ఎయిరిండియాకు చెందిన ఏ320 అనే భారీ విమానాన్ని ముంబై నుంచి అసోంకు ఓ ట్రక్కుపై తరలించేందుకు ప్రయత్నం చేశారు. ఈ క్రమంలోనే మోతీహరి పట్టణంలోని పిప్రాకోటి ప్రాంతానికి చేరుకున్న తర్వాత అక్కడ ఉన్న ఓవర్ బ్రిడ్జి దాటేందుకు ట్రక్కు ప్రయత్నించింది. అయితే ట్రక్కు డ్రైవర్ చేసిన పొరపాటు వల్ల ఆ విమానం ఆ బ్రిడ్జి కింద సగం దూరం వెళ్లిన తర్వాత చిక్కుకుపోయింది. దీంతో ఆ ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. ట్రక్కు డ్రైవర్ నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్లే విమానం చిక్కుకుపోయిందని అధికారులు తెలిపారు.

# ఎయిర్‌పోర్ట్ సహా రూ.15 వేల కోట్ల పనుల ప్రారంభోత్సవాలు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. ఉత్తర్‌ప్రదేశ్‌లోని అయోధ్యలో పర్యటిస్తున్నారు. అయోధ్యలో నూతనంగా నిర్మించిన ఎయిర్‌పోర్ట్, రైల్వే స్టేషన్ సహా వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవానికి ముందు ప్రధాని మోదీ.. అయోధ్యలో పర్యటిస్తుండటంతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. మరోవైపు.. ప్రధాని రాక నేపథ్యంలో అయోధ్య నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. అయోధ్య రైల్వే స్టేషన్, ఎయిర్‌పోర్ట్ సహా రూ.15,700 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. అయోధ్యలో పర్యటిస్తున్నారు. వచ్చే నెల 22 వ తేదీన అయోధ్యలో భవ్య రామమందిరాన్ని ప్రారంభించడానికి ముందు ప్రధాని మోదీ.. ఈ పర్యటనకు వెళ్లారు. దీంతో అయోధ్య నగరాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. మరోవైపు.. ఎలాంటి భద్రతా లోపాలు తలెత్తకుండా గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. ఇప్పటికే అయోధ్యకు చేరుకున్న ప్రధాని మోదీ.. ముందుగా రోడ్‌షో నిర్వహించారు. ఈ పర్యటనలో ఇటీవల అయోధ్యలో నిర్మించిన మహర్షి వాల్మీకి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టును ప్రారంభించను న్నారు. దీంతోపాటు అయోధ్య రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేసి అయోధ్య ధామ్ జంక్షన్ రైల్వే స్టేషన్‌ను కూడా జాతికి అంకితం ఇవ్వనున్నారు.
దీంతోపాటు హైవేలు, రైల్వే లైన్ డబ్లింగ్ పనులు, 6 వందే భారత్ రైళ్లు, 2 అమృత్ భారత్ రైళ్లకు జెండాలు ఊపి ప్రారంభించనున్నారు. ఈ మొత్తం పర్యటనలో రూ.15,700 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. శ్రీ మాతా వైష్ణో దేవి కత్రా - న్యూఢిల్లీ, అమృత్‌సర్ - న్యూఢిల్లీ, కోయంబత్తూరు-బెంగళూరు, మంగళూరు-మడ్‌గావ్, జల్నా-ముంబై, అయోధ్య-ఆనంద్ విహార్ టెర్మినల్‌తో పాటు అయోధ్య-దర్భంగా, మాల్దా టౌన్ మధ్య



నడిచే 6 వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రారంభించనున్నారు. వీటితోపాటు మరో 2 అమృత్ భారత్ రైళ్లకు కూడా ప్రధాని జెండా ఊపనున్నారు. ఇక జనవరి 17 వ తేదీ నుంచి అయోధ్యను బెంగళూరు కోల్‌కతాకు అనుసంధానించే డైరెక్ట్ ఫ్లైట్‌ను ప్రారంభిస్తున్న ట్లు ఎయిర్ ఇండియా ఇప్పటికే ప్రకటించింది. ఈ నెల ప్రారంభంలో విమానయాన సంస్థ అయోధ్య, ఢిల్లీ మధ్య నేరుగా విమానాన్ని ప్రకటించింది. ఈ పర్యటనలో ప్రధాని మొత్తం 46 ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు. అయోధ్య ధామ్ జంక్షన్ నుంచి 6 వందే భారత్, 2 అమృత్ భారత్ రైళ్లను జెండా ఊపి ప్రారంభించను న్నారు. అనంతరం మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయా న్ని ప్రారంభించి అక్కడే నిర్వహించనున్న బహిరంగ సభలో ప్రసంగిస్తారు. తర్వాత సహదత్‌గంజ్ నుంచి కొత్త ఘాట్ వరకు ఉన్న రామ్ పథ్, అయోధ్య ప్రధాన రహదారి నుంచి హనుమాన్ గర్హి మీదుగా శ్రీరామ జన్మభూమి వరకు ఉన్న భక్తి పథ్, జాతీయ రహదారి 27 నుంచి నయా ఘాట్ పాత వంతెన వరకు ఉన్న ధర్మ పథ్‌లను ప్రారంభించనున్నారు. రాజర్షి దశరథ్ అటానమస్ స్టేట్ మెడికల్ కాలేజీని ప్రారంభించను న్నారు. ఎన్‌హెచ్ 27 బైపాస్, మహోబ్రా బజార్ మీదుగా తేధి బజార్ శ్రీరామ జన్మభూమి వరకు మహర్షి అరుంధతి పార్కింగ్, కమర్షియల్ కాంప్లెక్స్.. అయోధ్య-సుల్తాన్‌పూర్ జాతీయ రహదారి-330 నుంచి విమానాశ్రయానికి జౌన్‌పూర్-అయోధ్య-బారాబంకి రైల్ లైన్ ప్రాజెక్టు కింద నాలుగు సెక్షన్ల రెట్టింపు పనులను ప్రారంభించనున్నారు.

# పీఓకేలోని శారదా ఆలయాన్ని ఆక్రమించిన పాక్ ఆర్మీ..

సరిహద్దుల్లో పాకిస్థాన్ చేసే అకృత్యాలు, చొరబాట్లు, ఇతర కార్యకలాపాలు తెలిసినవే. అయితే పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉన్న ప్రముఖ హిందూ దేవాలయం అయిన శారదా ఆలయాన్ని ప్రస్తుతం పాక్ సైన్యం ఆక్రమించింది. ఈ మేరకు శారదా ఆలయ కమిటీ తెలిపింది. ఈ నేపథ్యంలోనే సహాయం చేయాలని భారత ప్రభుత్వానికి సేవ్ శారద కమిటీ విజ్ఞప్తి చేసింది. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో పాకిస్థాన్ చేసే అరాచకాలు అన్నీ ఇన్నీ కావు. ఉగ్రవాద సంస్థలను పెంచి పోషించడం, అక్కడ ఉగ్రవాద శిక్షణలు ఇప్పించడం, ఉగ్రవాదులకు స్వయంగా పాక్ ఆర్మీ సహాయపడటం చూస్తూనే ఉన్నాం. ఇక పాక్ ఆక్రమిత కాశ్మీర్ నుంచి భారత్‌లోకి ఉగ్రవాదులను పంపించి.. ఉగ్రదాడులకు పాల్పడేలా పురమాయిస్తోంది. ఈ క్రమంలోనే పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ప్రముఖ ఆలయమైన శారదా ఆలయాన్ని ప్రస్తుతం పాక్ ఆర్మీ ఆక్రమించిందని.. ఆ ఆలయ కమిటీ సేవ్ శారద కమిటీ తాజాగా వెల్లడించింది. ఈ విషయాన్ని



సేవ్ శారద కమిటీ వ్యవస్థాపకుడు రవీంద్ర పండిత స్వయంగా తెలిపారు.
శారద ఆలయాన్ని ఆక్రమించిన పాకిస్థాన్ సైన్యం.. ఆలయ పరిసరాల్లో కాఫీ హోంని కూడా ఏర్పాటు చేసిందని రవీంద్ర పండిత పేర్కొన్నారు. శుక్రవారం బెంగళూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. అయితే శారదా ఆలయంలో పాకిస్థాన్ ఆర్మీ అక్రమంగా ఏర్పాటు చేసిన కాఫీ హోం ఆక్రమణలను తొలగించడానికి నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం చొరవ తీసుకోవాలని రవీంద్ర పండిత కోరారు. వాస్తవానికి ఈ స్థలం విషయంలో సేవ్ శారదా కమిటీకి అనుకూలంగా కోర్టు తీర్పు కూడా ఉందని ఆయన గుర్తు చేశారు. కోర్టు తీర్పు తమకు అనుకూలంగా ఉన్నప్పటికీ.. పాక్ సైన్యం మాత్రం ఆ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపడుతోందని తెలిపారు. శారదా ఆలయం గోడలను ధ్వంసం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పీఓకేలోని శారదా ఆలయంలో పాకిస్థాన్ ఆర్మీ చేస్తున్న దురాగతాలను తాము వ్యతిరేకిస్తూ తీవ్రంగా పోరాడుతున్నామని చెప్పారు. పీవోకేలోని స్థానిక ప్రజలు కూడా సేవ్ శారదా కమిటీకి మద్దతుగా నిలుస్తున్నారని తెలిపారు. అయితే తాము చేస్తున్న ఈ పోరాటానికి భారత ప్రభుత్వం కూడా మద్దతు తెలపాలని కోరుతున్నట్లు రవీంద్ర పండిత విజ్ఞప్తి చేశారు. ఈ వ్యవహారంపై వెంటనే భారత ప్రభుత్వం జోక్యం చేసుకొని పీఓకేలోని శారదా ఆలయ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని కోరారు. శారద ఆలయాన్ని అభివృద్ధి చేసి.. దానికి వారసత్వ సంపద గుర్తింపును ఇవ్వాలనని రవీంద్ర పండిత విజ్ఞప్తి చేశారు.

# బెంగళూరును కమ్మేసిన కరోనా..




నాలుగేళ్ల కిందట మొదటిసారి చైనాలో వెలుగుచూసిన కరోనా వైరష్.. యావత్ ప్రపంచాన్ని అతలాకుతలం చేసింది. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయారు. మరోసారి మహమ్మారి పంజా విసురుతోంది. కరోనా వైరస్‌లోని ఒమిక్రాన్ జాతికి చెందిన సబ్ వేరియంట్ జేఎన్ 1 ను భారత్, చైనా, యూకే, అమెరికా సహా ప్రపంచంలోని అనేక దేశాల్లో గుర్తించారు. దీనికి ఉన్న వేగంగా వ్యాప్తి చెందే గుణం కారణంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆసక్తికర వేరియంట్‌గా అభివర్ణించింది.
దేశంలో మరోసారి కరోనా మహమ్మారి ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. కోవిడ్-19 ముప్పు దాదాపు తొలగిపోయిందని భావిస్తున్న తరుణంలో... గత వారం పది రోజుల నుంచి మళ్లీ పాజిటివ్ కేసులు, మరణాలు క్రమంగా పెరుగుతున్నాయి. కేరళలో పెద్ద సంఖ్యలో కేసు నమోదవుతుండగా.. కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర సహా పలు రాష్ట్రాల్లోనూ మహమ్మారి విస్తరిస్తోంది. తాజాగా, బెంగళూరులో పరిస్థితి దారుణంగా ఉందని నివేదిక ఒకటి బయటపెట్టింది. దాదాపు రెండేళ్లుగా బెంగళూరులోని మురుగు నీటిలో సార్స్-కోవ్-2 పర్యవేక్షణ నిర్వహిస్తోన్న టాటా ఇన్‌స్టిట్యూట్ ఫర్ జెనెటిక్స్ అండ్ సొసైటీ (టిఐజీఎస్) ఇటీవల జరిగిన మంత్రివర్గ ఉపసంఘం తొలి సమావేశంలో నివేదికను అందజేసింది. ఈ సందర్భంగా మురుగు నీటిపై నిఘా కొనసాగించాలని సూచించింది. బెంగుళూరు మురుగునీటిలో గత రెండు వారాలుగా కోవిడ్-19 పాజిటివిటీ రేటు 96 శాతంగా ఉన్నట్టు టీఐజీఎస్ తాజా నివేదిక హెచ్చరించింది. మొత్తం 26 మురుగు కాలువల్లో 25 పాజిటివ్‌గా తేలాయి. హులిమావు, దొడ్డబెల్లి, నాగసంద్ర పీహెచ్1, యెలహంక, హలసూరు, కబ్బన్ పార్క్‌లోని ఎస్టీపీల్లో వైరల్ లోడ్ అధికంగా ఉన్నట్లు గుర్తించారు. దీనిపై టీఐజీఎస్ డైరెక్టర్ డాక్టర్ రాకేష్ కే మిశ్రా మాట్లాడుతూ.. అధిక పాజిటివిటీ రేట్‌ని చూడాల్సిన అవసరం లేదని దానికి బదులుగా పాజిటివిటీ చూపిన 25 సైట్‌ల మొత్తం ఫలితాలను పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. రాబోయే రోజుల్లో మరో ప్రాంతం కూడా కరోనా వైరస్‌కు నిలయంగా మారవచ్చని ఆయన పేర్కొన్నారు. 'వైరల్ లోడ్ పెరిగిందనే విషయంపై దృష్టి పెట్టాలి, అంటే మనం వేవ్ ప్రారంభంలో ఉన్నాం... మేము వాస్తవానికి 3-4 వారాలుగా వైరల్ నమూనాల పెరుగుదలను చూస్తున్నాం.. లక్షణాలు లేని చాలా మంది కరోనా పరీక్షలు చేయించుకోరు.. కానీ వారు ఇళ్ల నుంచి వచ్చే మురుగునీటి ద్వారా వైరస్‌ను బయటకు పంపుతారు.. ఇది అధిక వైరల్ లోడ్‌కు కారణం.. ఓమిక్రాన్ కొత్త సబ్-వేరియంట్ మనం జాగ్రత్తగా ఉండాలి' అని తెలిపారు.

# స్పిరిట్‌లో హిందీనటి కాజోల్ నటిస్తుందా?



ప్రభాస్ హీరోగా, దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామా 'స్పిరిట్'. ఈ చిత్రం మెగాస్టార్ చిరంజీవి చేతుల మీదుగా ఇటీవల పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జరుపుకుటుండగా.. ఈ ప్రాజెక్ట్ గురించి ఇండస్ట్రీలో ఒక ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం జోరుగా వినిపిస్తోంది. ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో బాలీవుడ్ సీనియర్ స్టార్ హీరోయిన్ కాజోల్ దేవగణ్ కీలక పాత్ర పోషించనున్నట్లు తెలుస్తుంది. 'స్పిరిట్' చిత్రంలో మొదట హీరోయిన్ పాత్ర కోసం బాలీవుడ్ నటి కరీనా కపూర్ పేరు వినిపించినప్పటికీ, ఆమె ఆ రూమర్‌లను ఖండించారు. ఇప్పటికే ఈ చిత్రంలో హీరోయిన్‌గా త్రిప్తి దిమ్రి ఎంపికయ్యారు. తాజాగా అందిన సమాచారం ప్రకారం, 'స్పిరిట్'లో ఒక శక్తివంతమైన పాత్ర కోసం దర్శకుడు సందీప్ రెడ్డి వంగా బాలీవుడ్ నటి కాజోల్‌ను సంప్రదించినట్లు తెలుస్తోంది. కాజోల్‌కి కూడా స్క్రిప్ట్ బాగా నచ్చిందని ఆమె ఈ ప్రాజెక్ట్‌లో భాగమవడానికి పాజిటివ్‌గా స్పందించినట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఈ వార్త నిజమైతే, 'స్పిరిట్' కాజోల్‌కు మొదటి తెలుగు సినిమా కానుంది. ఆమె ఇంతకుముందు కొన్ని తమిళ చిత్రాలలో నటించినప్పటికీ, తెలుగులో ఇప్పటివరకు నటించలేదు. కాజోల్ లాంటి నటి 'స్పిరిట్' టీంలో చేరితే, ఈ పాన్-ఇండియా ప్రాజెక్ట్‌కు మరింత బలం, క్రేజ్ వస్తుందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ఈ వార్తపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.



# ఆరు నెలలపాటు పబ్లిక్ ఈవెంట్‌లకు దూరంగా రెబల్



కాంబినేషన్‌లో రానున్న మోస్ట్-అవైటెడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చిత్రం 'స్పిరిట్' గురించి ఒక ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం టాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఇటీవల మొదలవ్వగా, దర్శకుడు సందీప్ వంగా ప్రభాస్ లుక్ విషయంలో అత్యంత గోప్యత పాటిస్తున్నట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం 'స్పిరిట్' సినిమాలోని ప్రభాస్ పాత్ర లుక్‌ను అభిమానులకు సర్‌ప్రైజ్‌గా ఉంచాలని సందీప్ వంగా గట్టిగా నిర్ణయించుకున్నారు. అందుకే, ఈ లుక్ లీక్ అవ్వకుండా ఉండేందుకు, రాబోయే ఆరు నెలల పాటు ప్రభాస్‌ని పబ్లిక్ ఈవెంట్స్‌కు దూరంగా ఉండాలని కోరినట్లు సమాచారం. పబ్లిక్ ఈవెంట్లు, ఎయిర్‌పోర్ట్‌లలో ప్రభాస్ కనిపిస్తే, ఆయన లుక్‌ను అభిమానులు లేదా మీడియా ఫొటోలు తీసే అవకాశం ఉంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, కొన్ని నెలల పాటు ఎలాంటి ప్రచార కార్యకలాపాలు లేదా బహిరంగ కార్యక్రమాలకు హాజరు కాకూడదని ప్రభాస్, సందీప్ వంగా నిర్ణయించుకున్నట్లుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నిర్ణయం ప్రభాస్ అభిమానులను కొంత నిరాశపరిచినా సందీప్ వంగా ప్రభాస్‌ను ఏ విధంగా ప్రెజెంట్ చేయబోతున్నారో చూడాలనే ఉత్సాహం మాత్రం వారిలో ఎక్కువగా ఉంది.

'స్పిరిట్' చిత్రంలో త్రిప్తి దిమ్రి కథానాయికగా నటిస్తుండగా, వివేక్ ఒబెరాయ్, ప్రకాశ్ రాజ్, కాంచన ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. ఈ భారీ చిత్రం 2027లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది.


# ఓటీటీ వేదికగా శివ విడుదల చేస్తాం: నాగ్



ఒకప్పటి కల్ట్ క్లాసిక్ 'శివ' ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి మరోసారి సందడి చేసిన క్రమంలో.. ఇప్పుడీ చిత్రాన్ని ఓటీటీలోకి అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని నాగార్జున చెప్పారు. తాజాగా గోవా వేదికగా జరిగిన ఇఫి వేడుకలో ఆయన పాల్గొన్నారు. 'శివ' గురించి, ఏయన్నార్ చిత్రాల గురించి మాట్లాడారు. శివ' రీరిలీజ్ వెర్షన్ ఓటీటీలో విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి . ఇప్పటికే పలు సంస్థలతో చర్చలు జరిపాం. ఎంతో కష్టపడి దీన్ని 4కే వెర్షన్‌లోకి మార్చాం. అందరూ చూసి ఎంజాయ్ చేయాలనే తపనతోనే ఓటీటీలో విడుదల చేయాలని అనుకుంటున్నాం. ఇప్పుడు గొప్ప టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది. సినిమాలను 4కే లోకి ఎలా మార్చాలో అర్థమైంది. ఏఐ వచ్చిన తర్వాత ప్రతి పని సులభమైంది. అన్నపూర్ణ స్టూడియోస్‌లో మంచి సాంకేతికత అందుబాటులో ఉందని చెప్పారు.

ఏయన్నార్ అలనాటి అనేక అపూర్వ సినిమాలను 4కే వెర్షన్‌లోకి మార్చాలంటే నెగెటివ్స్ లేవని చెప్పారు. అధునాతన సాంకేతిక హంగులతో ఏయన్నార్ పాత చిత్రాలను మళ్లీ ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ఉన్నా.. రైట్స్, నెగెటివ్స్ లేకపోవడంతో సాధ్యం కావట్లేదని నాగార్జున తెలిపారు. తన 100వ చిత్రం నుంచి కూడా త్వరలోనే అప్‌డేట్స్ వస్తాయని తెలిపారు. అలాగే అఖిల్ తదుపరి చిత్రం 'లెనిన్' పనులు శరవేగంగా జరుగుతున్నాయని వెల్లడించారు.

# బాలకృష్ణ మాత్రమే ఆ పాత్ర చేయగలడు




'అఖండ 2' కథ చెప్పినప్పుడు తనకు గూస్‌బంప్స్ వచ్చాయని నటుడు మురళీ మోహన్ అన్నారు. బోయపాటి శ్రీను దర్శకత్వంలో బాలకృష్ణ నటించిన చిత్రం 'అఖండ 2'. డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో మురళీ మోహన్ మాట్లాడుతూ.. ఈ సినిమాలో బాలకృష్ణ కాకుండా మరొకరు చేయలేరు అనిపించిందన్నారు. బాలకృష్ణ మాత్రమే ఈ పాత్ర చేయగలడని నిరూపించారని అన్నారు. పాత్ర అంత పవర్‌ఫుల్‌గా ఉందన్నారు. బాలకృష్ణతో 'అఖండ 2' చేస్తే అందరికీ పరమేశ్వరుడే కనిపించాలన్న లక్ష్యంతో బరిలోకి దిగినట్లు దర్శకుడు బోయపాటి శ్రీను అన్నారు. ఆయన దర్శకత్వంలో బాలకృష్ణ హీరోగా ముస్తాబైన చిత్రం 'అఖండ 2' హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్ ఏర్పాటు చేశారు. ఆ భగవంతుడే తనతో ఈ చిత్రం చేయించుకున్నాడని బోయపాటి అన్నారు.

# అప్పులు తీర్చిన

## ఆపద్బాంధవుడు శ్రీవిష్ణు

## దర్శకుడు వేణు వుడుగుల ఎమోషన్



తెలంగాణ నేపథ్యంలో వాస్తవిక అంశాలతో కూడిన సినిమాలు తీసే దర్శకుడిగా పేరు తెచ్చుకున్న వారిలలో వేణు వుడుగుల ఒకరు. నీది నాది ఒకే కథ(2018), విరాట పర్వం ఇలా తీసింది రెండు చిత్రాలే అయిన మంచి దర్శకుడిగా స్థానాన్ని నిలుపుకున్నాడు. తాజాగా అతడి నిర్మాణంలో వచ్చిన చిత్రం రాజు వెడ్స్ రాంబాయి. రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం సూపర్‌హిట్‌ను అందుకుంది. అయితే ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా వేణు ఉడుగుల మాట్లాడుతూ.. తన మొదటి సినిమా హీరో శ్రీవిష్ణు చేసిన సహాయాన్ని గుర్తు చేసుకుని ఇటీవల భావోద్వేగానికి లోనయ్యారు. శ్రీవిష్ణు కథానాయకుడిగా వేణు దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'నీది నాది ఒకే కథ' (2018). ఈ సినిమా సమయంలో తన ఆర్థిక ఇబ్బందుల గురించి వేణు తాజాగా మాట్లాడుతూ.. నా మొదటి సినిమా ప్రయాణాన్ని ప్రారంభించినప్పుడు, నేను కొన్ని తీవ్రమైన ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నాను. అప్పులు చాలా ఉండేవి.




# వారణాసి టైటిల్ సమస్య ఎదుర్కొంటోందా?

ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్‌స్టార్ మహేశ్ బాబు కాంబినేషన్‌లో రానున్న క్రేజీ ప్రాజెక్ట్ 'వారణాసి' పై ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియుల్లో భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. 2027లో రాబోతున్న ఈ సినిమా కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే, ఈ సినిమా టైటిల్‌ను ప్రకటించినప్పటి నుంచి సోషల్ మీడియాలో పలు రకాల వార్తలు చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా 'వారణాసి' అనే టైటిల్‌ను తెలుగులో గతంలోనే వేరే నిర్మాణ సంస్థ రిజిస్టర్ చేసుకున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. తాజాగా ఈ టైటిల్ వివాదం పరిష్కారమైనట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. వేరే నిర్మాణ సంస్థ కేవలం తెలుగులో మాత్రమే ఈ టైటిల్‌ను రిజిస్టర్ చేసుకోవడంతో, చిత్ర

బృందం తెలుగు వెర్షన్ టైటిల్‌లో స్వల్ప మార్పు చేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ సినిమా పలు భాషల్లో విడుదల కానున్నందున, తెలుగులో మాత్రం 'రాజమౌళి వారణాసి' అనే పేరుతో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు తెలుస్తోంది. ఇతర అన్ని భాషల్లో మాత్రం 'వారణాసి' అనే ఒరిజినల్ టైటిల్‌నే కొనసాగించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. దీనిపై చిత్ర యూనిట్ త్వరలో అధికారిక ప్రకటన విడుదల చేసే అవకాశం ఉంది. ఖలేజా సినిమా టైంలో కూడా ఇలా టైటిల్ వివాదం ఎదుర్కోగా.. మేకర్స్ ఆలోచించి మహేశ్ ఖలేజా అనే పేరుతో విడుదల చేయగా.. వివాదం సద్దమణిగింది.




# దుమ్మురేపుతున్న..

## పేరుగల్ల పెద్దిరెడ్డి ఫోక్ సాంగ్

తెలంగాణ జానపద గాయని, నృత్యకారిణి నాగదుర్గ నుంచి తాజాగా విడుదలైన పాట 'పేరుగల్ల పెద్దిరెడ్డి' ప్రస్తుతం యూట్యూబ్‌లో మరియు సోషల్ మీడియాలో దుమ్మురేపుతోంది. తెలంగాణ ఫోక్ సాంగ్స్‌తో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నాగదుర్గ, ఈ కొత్త పాటతో మరోసారి ప్రేక్షకులను ఆకర్షిస్తున్నారు. పేరుగల్ల పెద్దిరెడ్డి అంటూ వచ్చిన ఈ పాట తండ్రి మీద ప్రేమతో కూతురు చెబుతున్న నేపథ్యంలో ఉంది. పల్లెటూరి వాతావరణాన్ని, జానపద లయను ప్రతిబింబిస్తూ ఈ పాట ఆకట్టుకుంటుంది. ఎప్పటిలాగే, నాగదుర్గ ఈ పాటలో తనదైన శైలిలో చేసిన ఎనర్జిటిక్ డ్యాన్స్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. శుక్రవారం విడుదలైన ఈ పాట కొద్ది గంటల్లోనే యూట్యూబ్‌లో మిలియన్ల వ్యూస్‌ను సాధిస్తూ ట్రెండింగ్‌లో నిలిచింది. ప్లలె జానపద పాటల అభిమానుల మధ్య ఈ పాట క్రేజీ హిట్‌గా మారడంతో నాగదుర్గ ఖాతాలో మరో విజయవంతమైన జానపద పాట చేరింది. ఈ పాటకు బుల్లెట్ బండి లక్ష్మణ్ సాహిత్యం అందించగా.. మమత రమేష్ పాడింది. మదన్ కే సంగీతం అందించాడు.

Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.